# శుభోదయం!

WWW.SUBHODAYAMDAILY.COM

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

అమరావతి, హైదరాబాద్: సంపుటి : 01, సంచిక : 171, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) గురువారం - 29 - ఆగష్టు - 2024


## కూల్చడమే - హైడ్రా నోటీసులు ఇవ్వదు : కమిషనర్ రంగనాథ్



హైదరాబాద్ : చెరువు ఎఫ్‌టీఎల్ ఆక్రమించి కళాశాలలు నిర్మించే యాజమాన్యాలపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.రాజకీయ చదరంగంలో హైడ్రా పావుగా మారదల్చుకోవడం లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు.అయితే అందులో చదివే విద్యార్థుల భవిష్యత్‌ను రోడ్డున పడేయకుండా ఆయా కళాశాలల యాజమాన్యానికి కొంత సమయం ఇస్తామని రంగనాథ్ తెలిపారు.జీహెచ్ఎంసీలోని పలువురు బీజేపీ కార్పొరేటర్లు మంగళవారం బుద్ధభవన్‌లో ఉన్న హైడ్రా కార్యాలయంలో కమిషనర్ రంగనాథ్‌ను కలిసి చెరువులు, పార్కుల ఆక్రమణలపై ఫిర్యాదు చేశారు.

2లో

## తానా 2025 మహాసభల వేదిక డెట్రాయిట్...!



ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) 24వ మహాసభ డెట్రాయిట్లో నిర్వహించాలని నిర్ణయించారు. 2025 జులై మొదటి వారంలో ఈ వేడుకలు జరగనున్నాయి.అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ఈ మహాసభలకు కో-ఆర్డినేటర్‌గా ఉదయ్ కుమార్ చాపలమడుగు, చైర్మన్‌గా గంగాధర్ నాదెళ్ల నియమితులైనట్లు 'తానా' సెక్రటరీ రాజా కసుకుర్తి తెలిపారు. ఈ మేరకు బోర్డు, ఎగ్జిక్యూటివ్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.

## కృష్ణాష్టమి స్పెషల్..

### ఒక్కరోజే దేశంలో రూ.25,000 కోట్లు బిజినెస్!



న్యూఢిల్లీ, :దేశ వ్యాప్తంగా సోమవారం (ఆగస్టు 26) శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. జన్మాష్టమి పర్వదినాన తల్లిదండ్రులు తమ పిల్లలను

# అర్చకులకు వేతనం రూ.15 వేలకు పెంపు



- మేనిఫెస్టోలోని మరో హామీ అమలు
- అర్చకులకు సీఎం చంద్రబాబు గుడ్ న్యూస్
- వేద విద్యార్థులకు రూ.3 వేల నిరుద్యోగ భృతి
- రిలీజియస్ టూరిజం ప్రమోషన్‌కు మంత్రుల కమిటీ



అర్చకులకు సీఎం చంద్రబాబు వరాల జల్లు కురిపించారు. మేనిఫెస్టో హామీల మేరకు అర్చకులకు వేతనం రూ.15 వేలకు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకున్నారు. ధూపదీప నైవేద్యాలకు ఇచ్చే మొత్తం రూ. 5 వేల నుంచి రూ. 10 వేలకు పెంచుతూ ఆదేశాలిచ్చారు.

అమరావతి: మేనిఫెస్టోలోని మరో హామీ అమలు దిశగా సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు.మంగళవారం సచివాలయంలో దేవాదాయశాఖపై సమీక్ష నిర్వించిన ముఖ్యమంత్రి...కీలక నిర్ణయాలు ప్రకటించారు.ఈ సమీక్షలో అర్చకులకు శుభవార్త చెప్పారు. రూ.10 వేలు వేతనం వచ్చే అర్చకులకు

## కేంద్రం శుభవార్త.. ఆయుష్మాన్ భారత్ మొత్తం రూ.10 లక్షలకు పెంపు




న్యూఢిల్లీ :కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం.. పేదలు, సామాన్యుల సంక్షేమం కోసం అనేక రకాల పథకాలు అమలు చేస్తోన్న సంగతి తెలిసిందే. అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో అనేక రకాల పథకాలు తీసుకు వచ్చింది.ఈ క్రమంలోనే తాజాగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోబోతుందని సమాచారం. దీని వల్ల ఒక్కో కుటుంబానికి సుమారు 10 లక్షల రూపాయల వరకు లబ్ధి చేకూరనుందని తెలుస్తోంది. ఇంతకు కేంద్ర ప్రభుత్వం తీసుకోబోతున్న ఆ నిర్ణయం ఏంటి.. దీనికి ఎవరు అర్హులు.. వంటి పూర్తి వివరాలు మీ కోసం..పేదలు, సామాన్యులకు మెరుగైన వైద్యం అందించడం కోసం కేంద్ర ప్రభుత్వం కొన్నేళ్ల క్రితం ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రారంభించింది.

మిగతా..2లో

## పెద్దారెడ్డిని తాడిపత్రి నుంచి బహిష్కరించిన ఎస్పీ!



అనంతపురం : వైసీపీ అధికారంలో ఉన్నంత కాలం ఎదురే లేదన్నట్లుగా విర్రవీగిన వైసీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిపై అనంతపురం జిల్లా ఎస్పీ నియోజకవర్గ బహిష్కరణ వేటు వేశారు. స్థాయి మరిచి రెచ్చిపోయిన పెద్దారెడ్డిని పోలీసులు పటిష్ఠ బందోబస్తు మధ్య నియోజకవర్గం నుంచి అనంతపురం తరలించారు. ఇకపై నియోజకవర్గంలో అడుగుపెట్టాలంటే ముందస్తు అనుమతి తప్పని సరి అని స్పష్టం చేశారు. ఇటీవలి ఎన్నికల ఫలితాల తరువాత నియోజకవర్గంలో మిగతా..2లో

## ఇక్కడుంది చిరంజీవి ఫ్యామిలీ...

# మెగా ఫ్యాన్స్ మాత్రమే ...

- అల్లు అర్జున్ స్థాయిని మరిచి మాట్లాడుతున్నారు, జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి ఘాటు వ్యాఖ్యలు
- నా వ్యాఖ్యలు పూర్తిగా వ్యక్తిగతం
- పవన్ కళ్యాణ్ పై అల్లు అర్జున్ మామ కామెంట్స్
- మెగా, అల్లు అర్జున్ ఫ్యాన్స్ మధ్య వార్



విజయవాడ : గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో మెగా, అల్లు అర్జున్ ఫ్యాన్స్ మధ్య వార్ జరుగుతోంది. గతంలో హీరో అల్లు అర్జున్ చేసిన వ్యాఖ్యలు, మిగతా..2లో

## రుషికొండ భవనాలపై సీఎం చంద్రబాబు దృష్టి : మంత్రి నారాయణ



విశాఖపట్నం: గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అన్ని వ్యవస్థలూ నిర్వీర్యమయ్యాయని విమర్శించారు. రుషికొండ భవనాలపై సీఎం చంద్రబాబు దృష్టి సారించారని.. అందరితో చర్చించి ఆయన నిర్ణయం తీసుకుంటారన్నారు. విశాఖపట్నంలోని కాపులుప్పాడ డంపింగ్ యార్డును ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో కలిసి మంత్రి నారాయణ పరిశీలించారు.అక్కడ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్‌ను సందర్శించారు. అనంతరం నారాయణ మీడియాతో మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అన్ని వ్యవస్థల మిగతా..2లో

## ఏపీ సీఎం చంద్రబాబుతో బీజేపీ నేతల కీలక భేటీ

అమరావతి : ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరి రెండున్నర నెలలు దాటింది. ఇక నామినేటెడ్ పదవులపై తెలుగు తమ్ముళ్లు ఆశలు పెట్టుకున్నారు. పొత్తులో భాగంగా సీట్లు త్యాగం చేసిన టీడీపీ సీనియర్ నేతలు, మాజీ మంత్రులు కీలక నామినేటెడ్ పదవులు దక్కుతాయన్న ఆశతో ఉన్నారు. అయితే ప్రభుత్వంలో టీడీపీ భాగస్వామ్యంగా ఉన్న జనసేన, బీజేపీ నేతలు కూడా నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని కోరుతున్నారు. దీంతో నామినేటెడ్ పదవుల నియామకాలలో ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. ఈ తరుణంలో బీజేపీ కీలక నేతలు మంగళవారం టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబుతో భేటీ కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. సీఎం చంద్రబాబుతో బీజేపీ జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శి శివప్రకాశ్, ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి భేటీ అయ్యారు. తాజా రాజకీయ పరిణామాలతో పాటు కూటమిలో నెలకొన్న అంశాలపై ఈ



సమావేశంలో చర్చించినట్లు తెలుస్తుంది. అలానే నామినేటెడ్ పదవుల్లోనూ బీజేపీ నేతలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరినట్లు సమాచారం. చంద్రబాబుతో భేటీకి ముందు విజయవాడలోని పురందేశ్వరి నివాసంలో బీజేపీ నేతలు సమావేశమయ్యారు. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, ఎంపీ సీఎం రమేశ్, రాష్ట్ర మంత్రి వై సత్యకుమార్ యాదవ్, బీజేపీ ఫ్లోర్ లీడర్ విష్ణుకుమార్ రాజు, విప్ ఆదినారాయణరెడ్డి, ఎమ్మెల్యేలు సుజనా చౌదరి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, డాక్టర్ పార్థసారథి, ఎన్ ఈశ్వరరావు, రాష్ట్ర సంయుక్త ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ తదితరులు పురందరేశ్వరి నివాసంలో సమావేశమయ్యారు. తాజా రాజకీయ పరిణామాలతో పాటు రాష్ట్రంలో పార్టీ బలోపేతం చేయడం, నామినేటెడ్ పదవులు, జిల్లాల వారీగా ప్రాధాన్యత తదితర అంశాలపై చర్చించినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తుంది.

## రేపిస్టులకు మరణశిక్ష..

### 10 రోజుల్లో బిల్లు: మమతా బెనర్జీ



కోల్‌కతా: కోల్‌కతాలో వైద్యురాలి అత్యాచారం ఘటన నేపథ్యంలో పశ్చిమ బెంగాల్‌లో తీవ్ర ఉద్రక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో రేపిస్టులకు కఠినమైన శిక్షను విధించాలని సీఎం మమతా బెనర్జీ తెలిపారు. దీని కోసం వచ్చే వారం అసెంబ్లీ సమావేశాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఆ సమావేశాల్లో బిల్లును పాస్ చేస్తామని, రేపిస్టులకు మరణశిక్ష పడేలా ఆ బిల్లును రూపొందిస్తున్నట్లు దీదీ తెలిపారు. ఆ బిల్లును గవర్నర్‌కు పంపిస్తామని, ఒకవేళ గవర్నర్ బిల్లును ఆమోదించకుంటే, అప్పుడు తాము రాజ్‌భవన్ ఎదుట ధర్నా చేయనున్నట్లు మమతా బెనర్జీ వెల్లడించారు. ఇలాంటి బిల్లును గవర్నర్ పాస్ చేయాల్సిందే అని, ఇలాంటి వాటి నుంచి తప్పించుకోలేరని ఆమె చెప్పారు. ట్రైనీ వైద్యురాలి రేప్, మర్డర్ కేసును .. ప్రస్తుతం సీబీఐ విచారిస్తున్నది. అయితే ఆ కేసును సీబీఐ టేకోవర్ చేసుకుని 16 రోజులు అవుతోందని, న్యాయం జరగలేదని మమతా బెనర్జీ ఆరోపించారు. తృణమూల్ పార్టీ స్టూడెంట్ వింగ్ వ్యవస్థాపక వేడుకలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ.. కేసును ఛేధించేందుకు అయిదు రోజుల సమయం అడిగానని,కానీ ఆ కేసును సీబీఐకి అప్పగించినట్లు చెప్పారు. న్యాయం కావాలని వాళ్లకు లేదని, కేసును జాప్యం చేయాలని చూస్తున్నారని, ఇప్పటికే 16 రోజులైందని, ఇక న్యాయం ఎక్కడ ఉందని ఆమె అడిగారు.

## కోట్లాది మందికి గౌరవం కల్పించిన 'జన్ ధన్'కు పదేళ్లు..



ఢిల్లీ: దేశంలో ఆర్థిక సమ్మిళితత్వం పెంపొందించడంతో పాటు కోట్లాది మందికి గౌరవం కల్పించిన 'జన్ ధన్ యోజన' పథకానికి పదేళ్లు పూర్తయ్యాయంటూ ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా గుర్తు చేశారు. "ఈ రోజు ఇదో అద్భుత సందర్భం. జన్‌ధన్ యోజనకు పదేళ్లు. ఈ పథకం విజయవంతం కావడానికి కృషి చేసిన లబ్ధిదారులందరికీ అభినందనలు. జన్ ధన్ యోజన ఆర్థిక సమ్మిళితత్వాన్ని పెంపొందించడంతో పాటు కోట్లాది మందికి, ముఖ్యంగా మహిళలు, యువత, అణగారిన వర్గాలకు గౌరవాన్ని అందించడంలో ఈ పథకం కీలకంగా మారింది" అని ప్రధాని తన ట్వీట్‌లో పేర్కొన్నారు. కాగా, 2014లో ఎన్‌డీఏ ప్రభుత్వం ప్రారంభించిన ఈ పథకం.. పొదుపు ఖాతాలు, క్రెడిట్, ఇన్సూరెన్స్, పెన్షన్‌ల వంటి ఆర్థిక సేవలను సరసమైన ధరలకు అందించడంలో కీలకపాత్ర పోషించింది. ఈ ఏడాది ఆగస్టు 14 నాటికి ఈ పథకంలోని లబ్ధిదారుల సంఖ్య 53.1కోట్లకు చేరింది. ఈ లబ్ధిదారుల్లో దాదాపు 300 మిలియన్ల మంది మహిళలు ఉండడం విశేషం. అలాగే డిపాజిట్లు 2.3 ట్రిలియన్ రూపాయలు దాటాయి.

## తానా 2025 మహాసభల వేదిక డెట్రాయిట్...!

మొదటి పేజి తరువాయి

తానా' 2025 మహాసభలు జరిగే నగరాన్ని ఎంపిక చేయడానికి ఏర్పాటు చేసిన ముగ్గురు సభ్యుల కమిటీ నివేదికను తానా ఎగ్జిక్యూటివ్ సమావేశంలో ఆమోదించారు. ఈ ఎగ్జిక్యూటివ్ కమిటీకి శ్రీనివాస్ కోనేరు ఛైర్మన్‌గా వ్యవహరించారు. నరహరి కొడాలి, శ్రీనివాస్ దాసరి సభ్యులు. ప్రతిపదేళ్ళకు ఒకసారి తానా మహాసభలు డెట్రాయిట్లో జరగడం సంప్రదాయంగా వస్తోంది. 2005, 2015 సంవత్సరాల్లోనూ డెట్రాయిట్ నగరంలోనే 'తానా' మహాసభలు జరిగాయి. ఇప్పుడు కూడా ఆ సంప్రదాయానికి కొనసాగింపుగా 2025 సంవత్సరం 'తానా' మహాసభలను కూడా అక్కడే నిర్వహించాలని ముగ్గురు సభ్యుల కమిటీ నిర్ణయించడం విశేషం. డెట్రాయిట్ తెలుగు వారికి దగ్గరగా ఉంటుందని, హాజరయ్యే అతిథులకు వసతి సౌకర్యాలు కల్పించడానికి వీలుగా వుంటుందని 'తానా' కమిటీ ఈ నిర్ణయం తీసుకుంది.తానా ఛైర్మన్ గంగాధర్ నాదెళ్ల తానాలో పాత తరానికి, కొత్త తరానికి సుపరిచితులు. ఆయన పర్యవేక్షణలో తానా సభలు ఎలాంటి లోటు లేకుండా జరుగుతాయన్న అభిప్రాయాలు వున్నాయి. అలాగే సమన్వయకర్తగా నియమితులైన ఉదయ్ కుమార్ చాపలమడుగు కృష్ణా జిల్లాలోని చల్లపల్లి వాస్తవ్యులు. 'తానా'లో అనేక కీలక పదవులు నిర్వహించారు. డెట్రాయిట్ తెలుగు అసోసియేషన్ (డీటీఏ) కార్యనిర్వాహక కమిటీలోనూ ఆయన అనేక కీలక పదవులు నిర్వహించారు. ముఖ్యంగా, డీటీఏ 25, 40వ వార్షికోత్సవాల సందర్భంగా ఉదయ్ కుమార్ చేసిన కృషి అందరి ప్రశంసలను అందుకుంది. 2005 డెట్రాయిట్ తానా ద్వైవార్షిక సదస్సుకు డిప్యూటీ కో-ఆర్డినేటర్‌గానూ ఆయన పనిచేశారు. 2007లో తానా చైతన్య స్రవంతి కో-ఆర్డినేటర్‌గానూ పనిచేశారు. ఈయన ఎవరో కాదు... ప్రముఖ నటుడు, బాబాయ్, దివంగత చలపతి రావు అల్లుడు. అద్భుతమైన ప్రసంగ నైపుణ్యం ఆయన సొంతం. ఆయన ప్రసంగాలు తెలుగు ప్రజల్లో మంచి గుర్తింపు పొందాయి. డెట్రాయిట్లో జరగనున్న తానా సదస్సుకు ప్రతిభావంతులను బాధ్యులుగా ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తమవుతోందని 'తానా' కార్యదర్శి రాజా కసుకుర్తి తెలిపారు.

## కృష్ణాష్టమి స్పెషల్..
## నిన్న ఒక్కరోజే దేశంలో
## రూ.25,000 కోట్లు బిజినెస్!

న్యూఢిల్లీ :దేశ వ్యాప్తంగా సోమవారం (ఆగస్టు 26) శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. జన్మాష్టమి పర్వదినాన తల్లిదండ్రులు తమ పిల్లలను బాల గోపాలుడిగా అందంగా ముస్తాబు చేసి మురిసిపోయారు.సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు కృష్ణుడు, గోపిక గెటప్ లో ఉన్న ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేసి మురిసిపోయారు.కరోనా వేవ్ తగ్గిన తర్వాత పండుగలు, పెళ్లిళ్ల ఇతర శుభకార్యాలు జోరందుకున్నాయి.ఎన్నడూ లేని విధంగా మార్కెట్ జరుగుతుందని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ చెబుతుంది.ఈ క్రమంలోనే నిన్న శ్రీకృష్ణ జన్మాష్టమికి ఏకంగా రూ.25 వేల కోట్ల వ్యాపారం జరిగిందని తెలిపింది.పూర్తి వివరాల్లోకి వెళితే..భారత దేశంలో శ్రీకృష్ణా జయంతి అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. ఈ ఏడాది జన్మాష్టమి ఆగస్టు 26న జరుపుకున్నారు.కృష్ణాష్టమి రోజు భక్తులు ఉపవాసం ఉండి ఇళ్లను పువ్వులు, దీపాలతో అలంకరించారు. స్థానికంగా ఉండే ఆలయాలకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.భజనలు, మతపరమైన నృత్యాలతో సందడి వాతావరణం నెలకొంది.ఈ ఏడాది శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా పెద్ద ఎత్తున బిజినెస్ జరిగిందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. పూలు, పండ్లు, స్వీట్లు, శ్రీకృష్ణుడు, గోపికల కాస్ట్యూమ్స్, అలంకార వస్తువులు, ఉపవాస స్వీట్లు,పాలు,పెరుగు,వెన్న,డ్రై ఫ్రూట్స్‌తో సహా వివిధ రంగాల్లో గణనీయమైన వ్యాపారం జరిగిందని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ జాతీయ ప్రధాన కార్యదర్శి, చాందినీ చౌక్‌కు చెందిన పార్లమెంటు సభ్యుడు ప్రవీణ్ ఖండేల్వాల్ పేర్కొన్నారు.గతంతో పోల్చితే ఈ ఏడాది పండుగల సందర్భంగా వ్యాపారం గణనీయంగా పెరిగిపోతుందని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ వర్గాలు చెబుతున్నాయి. రాఖీ సందర్భంగా పండుగ వ్యాపారం రూ.12,000 కోట్లకు మించి జరిగినట్లు తెలిపారు. గతంలో కన్నా ఈ ఏడాది శ్రీకృష్ణాష్టమి సందర్భంగా దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున వ్యాపారం జరిగిందని అంటున్నారు. నిన్న స్కూల్స్, ఆలయాలు, ఇండ్లల్లో ఎక్కడ చూసినా చిన్న పిల్లలు కృష్ణుడు, గోపిక గెటప్ లో చూడముచ్చటగా సందడి చేశారు.

## కూల్చడమే - హైడ్రా నోటీసులు ఇవ్వదు : కమిషనర్ రంగనాథ్

మొదటి పేజి తరువాయి

ఓవైసీ, మల్లారెడ్డి సహా పలు ఆక్రమణలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా బీజేపీ కార్పొరేటర్లతో మాట్లాడిన రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు.హైడ్రా ఎలాంటి నోటీసులు ఇవ్వదని, కూల్చడమే తెలుసునని అన్నారు.పార్టీలకు అతీతంగా హైడ్రా చర్యలుంటాయని కార్పొరేటర్లకు వివరించారు.

## కేంద్రం శుభవార్త.. ఆయుష్మాన్ భారత్
## మొత్తం రూ.10 లక్షలకు పెంపు

దీని ద్వార ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల వరకు వైద్య బీమా కవరేజ్ లభించనుంది. ఈ క్రమంలో ఈ పథకానికి సంబంధించి తాజాగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనుందని సమాచారం. ఆయుష్మాన్ భారత్ పథకం మొత్తాన్ని10 లక్షల రూపాయల వరకు పెంచాలని భావిస్తోందట. అదే మహిళలకు అయితే ఈ మొత్తాన్ని 15 లక్షల రూపాయల వరకు పెంచాలని నిర్ణయం తీసుకోబోతుందని సమాచారం. ఆ వివరాలు.ఈ పథకం కింద ప్రస్తుతం ఉన్న బీమా ఇన్సూరెన్స్ కవరేజీ మొత్తం రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచే యోచనలో ఉందట. మహిళలకు అయితే దీనిని రూ. 15 లక్షలకు పెంచే యోచనలో ఉంది. ఇక కుటుంబానికి ఇంత మొత్తం వైద్య ఖర్చుల కింద వస్తుందన్నమాట. రానున్న ఐదేళ్లలో ఈ స్కీం లబ్ధిదారుల సంఖ్యను 55 కోట్ల నుంచి 100 కోట్లకు విస్తరించాలన్న లక్ష్యంతో పని చేస్తోంది కేంద్ర ప్రభుత్వం. ఐదేళ్ల లోపు లబ్ధిదారుల సంఖ్యను పెంచడంపై సెక్రటరీ బృందం తన సిఫార్సుల్ని సమర్పించింది. 9 మంత్రిత్వ శాఖలతో కూడిన సెక్రటరీ బృందం.. త్వరలోనే కప్‌బోర్డ్ సెక్రటరీకి ప్రజెంటేషన్ ఇవ్వనుంది.ఆయుష్మాన్ భారత్ కింద ప్రస్తుతం దాదాపు 7.22 లక్షల వ్యక్తిగత ప్రైవేట్ ఆస్పత్రి పడకలు ఉన్నాయి. 2026-27 నాటికి వీటిని 9.32 లక్షలకు, 2028-29 కల్లా 11.12 లక్షలకు పెంచాలని కేంద్ర మంత్రిత్వ శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. జూన్ 30 వరకు దాదాపు 7.37 కోట్ల మంది ప్రజలు ఈ స్కీం కింద ఆస్పత్రిల్లో జాయిన్ అయ్యి వేర్వేరు చికిత్సలు పొందారు.గతేడాది కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన వివరాల ప్రకారం.. ఆయుష్మాన్ కార్డుల్లో మొత్తం మహిళల వాటా 49 శాతంగా ఉంది. ఈ స్కీం కింద ఆమోదం పొందిన అన్ని ఆస్పత్రుల్లో దాదాపు 48 శాతం మహిళలకు సంబంధించినవే కావడం గమనార్హం.

## పెద్దారెడ్డిని తాడిపత్రి నుంచి బహిష్కరించిన ఎస్పీ!

మొదటి పేజి తరువాయి

చెలరేగిని హింసాకాండ నేపథ్యంలో ఎస్పీ కేతిరెడ్డి నియోజకవర్గ ఎంట్రీపై బహిష్కరణ అస్త్రం ప్రయోగించారు.ఈ మేరకు కేతిరెడ్డి పెద్దారెడ్డి నివాసానికి పోలీసులు నోటీసులు అంటించారు. ముందస్తు సమాచారం,అనుమతి లేకుండా పెద్దారెడ్డి నియోజకవర్గంలో అడుగుపెట్టరాదన్నది ఆ నోటీసుల సారాంశం. ఎన్నికల ఫలితాల అనంతరం కేతిరెడ్డి పెద్దారెడ్డి నియోజకవర్గంలోఅడుగుపెట్టిన ప్రతిసారీ హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్న నేపథ్యంలో ఎస్పీ ఈ నిర్ణయం తీసుకున్నారు. కేతిరెడ్డి పెద్దారెడ్డి వర్గీయులు, తెలుగుదేశం వర్గీయుల మధ్య ఘర్షణల నేపథ్యంలో పెద్దారెడ్డి ప్రజెన్స్ పరిస్థితిని మరింత దిగజారుస్తుందని భావించిన పోలీసులు ముందస్తు అనుమతి లేకుండా ఆయన నియోజకవర్గంలోకి ప్రవేశించడాన్ని నిషేధించారు.తాజాగా ఇటీవల పెద్దారెడ్డి తన నివాసానికి వచ్చిన సందర్భంగా కూడా పెద్ద ఎత్తున ఘర్షణలు జరిగాయి.ఈ ఘర్షణల్లో వాహనాలు దగ్ధం అయ్యాయి,ఆస్తి నష్టం సంభవించింది. దీంతో పోలీసులు పెద్దారెడ్డిని నియోజకవర్గం బయటకు సాగనంపారు. పటిష్ఠ బందోబస్తు మధ్య పెద్దారెడ్డిని అనంతపురంకు తరలించిన పోలీసులు ఇకపై ముందస్తు అనుమతి లేకుండా నియోజకవర్గంలోకి ప్రవేశించవద్దని నిషేధం విధించారు. తాడిపత్రి నియోజకవర్గంలోని పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించి, పర్యవేక్షించిన డీజీపీ నియోజకవర్గంలో హింసాకాండకు సంబంధించిన నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.ఆ నివేదికలో తెలుగుదేశం, వైసీపీకి చెందిన కీలక నేతల ప్రజెన్స్ వల్లనే తాడిపత్రిలో శాంతి భద్రతల పరిస్థితి అదుపుతప్పుతోందని డీజీపీ పేర్కొన్నారు.ఆ నివేదిక ఆధారంగానే ఎస్పీ పెద్దారెడ్డిని నియోజకవర్గంలో ప్రవేశించకుండా ఆంక్షలు విధించారు.

## అర్చకులకు వేతనంరూ.15 వేలకు పెంపు

మొదటి పేజి తరువాయి

ఇకపై రూ. 15 వేలు ఇవ్వాలని నిర్ణయించారు.అలాగే ధూపదీప నైవేద్యాలకు ఇచ్చే మొత్తం రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంచుతూ సీఎం నిర్ణయం తీసుకున్నారు.నిరుద్యోగ వేద విద్యార్థులకు నెలకు రూ. 3 వేలు భృతి ఇవ్వాలని నిర్ణయించారు. నాయీ బ్రాహ్మణులకు కనీస వేతనం రూ. 25 వేలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.దేవాలయాల్లో ఆధ్యాత్మికత వెల్లివిరియాలని, అపచారాలకు చోటు ఉండకూడదని సీఎం చంద్రబాబు ఆదేశించారు. దేవాలయాల దగ్గర బలవంతపు మత మార్పిడులు, అన్యమతస్థుల ప్రచారం చేయకూడదని, భక్తుల మనోభావాలకు, ఆగమశాస్త్ర నిబంధనలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. దేవాలయాల్లో పరిశుభ్రత, ప్రసాదంలో నాణ్యత, ప్రశాంత వాతావరణం కనిపించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.రిలీజియస్ టూరిజం ప్రమోషన్ కోసం దేవాదాయ, ఫారెస్ట్, టూరిజం శాఖల మంత్రులతో కమిటీ వేయనున్నట్లు సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. దేవాలయాల ట్రస్ట్ బోర్డులో అదనంగా మరో ఇద్దరికి అవకాశం కల్పించనున్నామన్నారు. సీజీఎఫ్ కింద, శ్రీవాణి ట్రస్ట్ నిధుల ద్వారా జరిగే పనుల్లో ప్రారంభం కాని పనులు నిలిపివేస్తూ ఆదేశాలు ఇచ్చారు. దేవాలయ ఆస్తుల పరిరక్షణకు కమిటీల ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. సింహాచలం పంచగ్రామాల సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఇక్కడుంది చిరంజీవి ఫ్యామిలీ... మెగా ఫ్యాన్స్ మాత్రమే ...

మొదటి పేజి తరువాయి



ఎన్నికల సమయంలో వైసీపీ అభ్యర్థికి అల్లు అర్జున్ సపోర్ట్ చేయడంపై మెగా ఫ్యాన్స్, జనసేన మద్దతుదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇటీవల ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఎర్రచందనం దొంగలను హీరోలుగా చూపిస్తున్నారన్నారు. ఈ కామెంట్స్ పై బన్నీ ఫ్యాన్స్ గరం అవుతున్నారు. ఈ వ్యాఖ్యలకు కౌంటర్ గా అల్లు అర్జున్ ఓ సినీ కార్యక్రమంలో నాకు ఇష్టముంటేనే వస్తా, నా ఫ్యాన్స్ కోసమే నేను హీరో అయ్యాను అంటూ పరోక్షంగా పవన్ కల్యాణ్‌కు కౌంటర్ ఇచ్చారు.అల్లు అర్జున్ వ్యాఖ్యలకు తాడేపల్లిగూడెం జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కౌంటర్ ఇచ్చారు. అల్లు అర్జున్ కు ఫ్యాన్స్ ఉన్న విషయం తనకు తెలియదన్నారు. ఆయన తనకు ఫ్యాన్స్ ఉన్నారని ఊహించుకుంటున్నారేమో, ఇక్కడుంది చిరంజీవి ఫ్యామిలీ, మెగా ఫ్యాన్స్ మాత్రమే అన్నారు. మెగా ఫ్యామిలీ నుంచి విడిపోయి ఎవరైనా షామియానా కంపెనీల్లాగా బ్రాంచ్ లు పెట్టుకున్నారేమో తమకు తెలియదన్నారు. అల్లు అర్జున్ తన స్థాయిని మరిచి మాట్లాడుతున్నారన్నారు. జనసేన పోటీ చేసిన 21 స్థానాల్లో గెలిచిందని, అల్లు అర్జున్ స్వయంగా వెళ్లి ప్రచారం చేసినా వైసీపీ అభ్యర్థి ఓడిపోయారని విమర్శించారు. అల్లు అర్జున్ అవసరం మాకు లేదని ఘాటుగా స్పందించారు."చిరంజీవి అభిమానులు, పవన్ కల్యాణ్ అభిమానులు, రామ్ చరణ్ ఫ్యాన్స్ మీలో ఆ నటులను చూసుకుంటున్నారు అంతే. నాకు ఇష్టముంటేనే వస్తా, నిన్ను ఎవరు రమ్మన్నారు. నువ్వు వస్తే ఏంటి, రాకపోతే ఏంటి? అల్లు అరవింద్ ఎంపీగా నిలబడితే గెలిపించుకోలేకపోయారు. మీరు అందర్నీ విమర్శించడం సరికాదు" - జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్"నాకు ఇష్టమైతే నేను వస్తా.. ఒక మెగా అభిమానిగా చిరంజీవిని కానీ, నాగబాబును కానీ, పవన్ కల్యాణ్ ను కానీ ఎవరైనా సరే గౌరవం లేకుండా మాట్లాడితే నేను వస్తా! గతాన్ని మర్చిపోయి మాట్లాడితే కచ్చితంగా వస్తా! మరీ ముఖ్యంగా నేను చెప్పదలుచుకున్నది ఏమనగా.. నా వ్యాఖ్యలు పూర్తిగా వ్యక్తిగతం. ఒక మెగా అభిమానిగా మాత్రమే నేను స్పందించా గమనించగలరు" అని బొలిశెట్టి ట్వీట్ చేశారు.మెగా ,అల్లు ఫ్యామిలీల మధ్య విభేదాలు తారస్థాయికి చేరుకున్నట్లు కనిపిస్తున్నాయి. పైకి అంతా బాగానే ఉన్నట్లు కనిపిస్తున్నా... లోలోపల మాత్రం వివాదాలు తీవ్రస్థాయికి చెరుకున్నట్లు కనిపిస్తోంది. మెగా ఫ్యామిలీ వాట్సప్ గ్రూప్ నుంచి అల్లు అర్జున్ ఎగ్జిట్ అయ్యారనే వార్తలు ఇటీవల ప్రచారం అయ్యాయి. అల్లు అర్జున్ వైసీపీ అభ్యర్థికి మద్దతు తెలపడంతో నాగబాబు ట్వీట్ చేయడం, ఆ తర్వాత ఆయన ట్విట్టర్ అకౌంట్ నే డిలీట్ చేయడం సంచలనం అయ్యింది.హీరోలు అడువులను నరికి స్మగ్లింగ్ చేస్తున్నారని ఇటీవల పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఇలాంటి సినిమాలు చేయడానికి చాలా ఇబ్బంది పడతానన్నారు. అయితే పవన్ కల్యాణ్ ఈ వ్యాఖ్యలు అల్లు అర్జున్‌ను ఉద్దేశించే అన్నారని ఆయన ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై అల్లు అర్జున్ భార్య స్నేహారెడ్డి తండ్రి చంద్ర శేఖర్ రెడ్డి స్పందించారు. పవన్ కల్యాణ్ అలా మాట్లాడి ఉండకూడదని, తన వ్యాఖ్యలను పవన్ వివరణ ఇవ్వాల్సింది అన్నారు. పవన్ కల్యాణ్ తన వ్యాఖ్యలని వెనక్కి తీసుకోవాలని కోరారు. పుష్ప సినిమాలో నటనకు అల్లు అర్జున్‌కి నేషనల్ అవార్డు వచ్చిందని గుర్తుచేశారు. దీంతో మెగా వర్సెస్ అల్లు వివాదంలో కుటుంబ సభ్యులు ఎంటర్ అయినట్లైంది.

## రుషికొండ భవనాలపై సీఎం చంద్రబాబు దృష్టి

మొదటి పేజి తరువాయి



నిర్వీర్యమయ్యాయని విమర్శించారు. రుషికొండ భవనాలపై సీఎం చంద్రబాబు దృష్టి సారించారని.. అందరితో చర్చించి ఆయన నిర్ణయం తీసుకుంటారన్నారు.ఇతర దేశాల్లో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిర్వహణలో దుర్వాసన లేదు. అదే విధానంపై అధ్యయనం చేసి ఇక్కడా అమలు చేస్తాం. వైసీపీ హయాంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయి. గత ఐదేళ్లలో ఒక్క మంత్రి కూడా ఈ ప్లాంట్‌కు రాలేదు. 2023లో రూ.450 కోట్ల నిధులు వస్తే వాటినీ పక్కదారి పట్టించారు. సీఎం చంద్రబాబు చొరవ తీసుకుని ఆ డబ్బు మున్సిపల్ శాఖకు ఇచ్చారు. వచ్చే నెల నాటికి టీడీఆర్ కుంభకోణాలపై స్పష్టత వస్తుంది. సెప్టెంబర్ 13న మరో 75 క్యాంటీన్లు ప్రారంభిస్తాం. గతంలో ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి నిర్మాణాలు చేశారు. అక్రమ నిర్మాణాలను వదులుకోవాలని పిలుపునిస్తున్నా. నిర్మాణాలు వదులుకోకపోతే మేమే స్వాధీనం చేసుకుంటాం. ఆక్రమించి నిర్మించిన భవనాల్లో కొన్నింటిని ఇప్పటికే కూలగొట్టాం అని నారాయణ తెలిపారు. విశాఖలో పార్కును ఆక్రమించి నిర్మాణాలు చేశారని గంటా శ్రీనివాసరావు అన్నారు. అక్రమ నిర్మాణాలు చేపడితే హైడ్రా తరహా చర్యలు మొదలు పెట్టాల్సి ఉంటుందన్నారు.

## జనవరి నుంచి జన్మభూమి 2.0



అమరావతి: జన్మభూమి 2.0 కార్యక్రమాన్ని వచ్చే ఏడాది జనవరి నుంచి ప్రారంభించనున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. రాష్ట్ర సచివాలయంలో మంగళవారం ఆయన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణం, అటవీ శాఖలపై సమీక్ష నిర్వహించారు. పంచాయతీరాజ్ శాఖలో తీసుకున్న పలు నిర్ణయాలను సంబంధిత శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ వివరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'జన్మభూమి 2.0 కార్యక్రమంలో భాగంగా గ్రామాల అభివృద్ధికి ముందుకు వచ్చే వారితో కలిసి పల్లెల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతాం. గ్రామాల్లో వచ్చే ఐదేళ్లలో 17,500 కిలోమీటర్ల మేర సిమెంట్ రోడ్లు, 10 వేల కిలోమీటర్ల మేర డ్రైనేజీ కాల్వలు నిర్మిస్తాం. ఇందులో ఏడాదికి ఎంత చొప్పున పనులు చేయగలరో అధికారులు లక్ష్యంగా నిర్దేశించుకోవాలి. పంచాయతీరాజ్ శాఖకు ఇవ్వాల్సిన రూ.990 కోట్లను వెంటనే ఆర్థిక శాఖ నుంచి విడుదల చేస్తాం. జల్‌జీవన్ మిషన్ పథకం అమలు కోసం రాష్ట్ర వాటా కింద రూ.500 కోట్లు విడుదల చేస్తాం. కేంద్రం ఇచ్చే నిధులను కూడా సద్వినియోగం చేసుకుని ఇంటింటికీ తాగునీరు అందిస్తాం' అని చెప్పారు. ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో 2,500 కిలోమీటర్ల మేర బీటీ రోడ్లు, 5 లక్షల ఫామ్‌పాండ్స్ తవ్వకాలను లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు ఈ సందర్భంగా సీఎంకు వివరించారు. ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో అడవుల్లో టూరిజం అభివృద్ధికి చర్యలు చేపట్టాలని అటవీ, పర్యావరణ శాఖ అధికారులను చంద్రబాబు ఆదేశించారు.

సాంప్రదాయేతర విద్యుత్‌కు ఏపీనే కేంద్రం

సాంప్రదాయేతర విద్యుత్ ఉత్పత్తికి రాష్ట్రంలో అనేక అవకాశాలున్నాయని వాటిని సద్వినియోగం చేసుకుంటే దేశంలోనే సాంప్రదాయేతర విద్యుత్ ఉత్పత్తికి ఆంధ్రప్రదేశ్ అతిపెద్ద కేంద్రం అవుతుందని సీఎం అన్నారు. నూతన ఇంధన పాలసీ-ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024 పై సంబంధిత శాఖాధికారులతో సీఎం సమీక్షించారు.


# పానీపూరి అమ్ముతూ.. యూనివర్సిటీ టాపర్ గా నిలిచిన యువతి!





కర్నూల్ :ప్రతి మనిషి జీవితంలో కష్టాలు, సమస్యలు అనేవి సర్వసాధారణం. అయితే వాటిని ధైర్యంగా ఎదుర్కొంటూ ముందుకు సాగిన వారు మాత్రమే జీవితంలో విజేతలుగా నిలబడారు. అలానే విద్యార్థులు విషయంలో కూడా..ఆర్థిక సమస్యలకు భయపడితే..ముందుకు సాగలేరు. వాటికి పరిష్కారం కనుక్కునే దిశగా అడుగులు వేస్తే.. అవే మనకు విజయాన్ని అందిస్తాయి. అచ్చం అలానే ఓ యువతి భావించింది. కష్టాలు, కన్నీళ్లు పోవాలంటే చదువొక్కటే మార్గం అనుకుంది. అమ్మానాన్నలు పడుతున్న కష్టాన్న చూసి..ఆ బాధలు పోవాలని పట్టుదలతో చదివింది. ఆ కసిని యూనివర్శిటీ స్థాయిలో ప్రదర్శించి ఏకంగా 6 గోల్డ్ మెడల్స్ సాధించింది. మరి.. పానీపూరి అమ్ముతూ.. యూనివర్సిటీ టాపర్ గా నిలిచిన ఆ యువతి స్టోరీ ఇప్పుడు తెలుసుకుందాం..కర్నూలు పట్టణంలోని గాయత్రి ఎస్టేట్ ప్రాంతంలో మిట్టా సురేంద్ర, సరస్వతి అనే దంపతులు నివాసం ఉంటున్నారు. వారు పానీపూరి అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు. వారికి ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు. వారిలో ఓ కుమార్తె కోమల్ ప్రియా. ఇక ఆడపిల్లలను బాగా చదివిస్తే..వారి కాళ్లపై వాళ్లు నిలబడి జీవిస్తారని సురేంద్ర బలంగా నమ్ముతారు. అందుకే పిల్లల చదువుల విషయంలో ఆయన ఏమాత్రం వెనుకడుగు వేయడం లేదు. ఇదే సమయంలో వారి కుటుంబం బాగా ఆర్థికంగా ఇబ్బందులతో ఉంది. తల్లిదండ్రుల కష్టాన్ని చూసి.. చదువుల్లో బాగా రాణించాలని కోమల్ ప్రియా భావించింది. అంతేకాక తల్లిదండ్రులకు పానీపూరి తయారీలో సాయం చేస్తూనే తన చదువులను కొనసాగించింది.ఈ క్రమంలోనే పదో తరగతిలో అద్భుత ప్రతిభను కనబర్చింది ప్రియా. డాక్టర్ కావాలని కలలు కన్నా నీట్ లో ఆశించిన ర్యాంకును ప్రియా సాధించలేదు. ఇదే సమయంలో బీఎస్సీ అగ్రికల్చర్ లో ఉచిత సీటు సాధించింది. ఈ క్రమంలోనే నంద్యాల జిల్లా మహానందిలోని ఆచార్య ఎన్జీ రంగా కళాశాలలో చేరింది. అక్కడే నిర్వహించే ఇంటర్నేషనల్ ట్రైనింగ్ సెలక్ట్ అయింది. తన కుటుంబ పరిస్థితి చూసే..బాగా చదవాలనే కసి తనలో పెరిగిందని, కోమల్ ప్రియా తెలిపారు. నిరంతరం తన తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని గుర్తు చేసుకుని, ఆ కష్టాలు తొలగించాలనే భావించినట్లు తెలిపింది. అలా చదువుపై కసి పెంచుకుని కష్టపడి చదివింది. విశ్వవిద్యాలయ చరిత్రలో ఎవరికి సాధ్యం కాని విధంగా ఆరు బంగారు పతకాలు గెలిచింది.ఇక ఎమ్మెస్సీ ప్రవేశ పరీక్షలు రాయగ..జాతీయ స్థాయిలో 27వ ర్యాంకును ప్రియా సాధించింది. ఆ ర్యాంకుతో ఢిల్లీలో ఇండియన్ అగ్రికల్చర్ ఇన్ స్టిట్యూట్ లో సీటు సాధించింది. రెండేళ్లలో కీటక శాస్త్ర విభాగంలో ఎమ్మెస్సీ చేసింది. ఇటీవలే పీహెచ్ డీ పరీక్షలు రాసి.. ఫలితాల కోసం ఎదురు చూస్తుంది. తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉంటూనే చదువుల్లో రాణిస్తుంది కోమల్ ప్రియా. చదువు కోసం ఆర్థిక కష్టాలను ఎదుర్కొంటూనే వర్సిటీ స్థాయిలో 6 గోల్డ్ మెడల్స్ సాధించింది రికార్డు సృష్టించింది. తల్లిదండ్రులు లక్షల డబ్బులు ఖర్చు చేసినా కొందరు విద్యార్థులు చదువులో రాణించడం లేదు. కానీ తల్లిదండ్రుల కష్టాలను అర్థం చేసుకుని, ఆర్థిక సమస్యలకు భయపడక..ధైర్యంగా ఎదుర్కొంటూ..చదువుల్లో విజేతగా నిలిచి.. అందరికీ ఆదర్శంగా నిలిచింది ప్రియా. భవిష్యత్ లో ఉన్నత చదువులు చదివి..దేశాభివృద్ధికి తోడ్పడతానని ప్రియా చెబుతుంది. మరి.. యువతి సక్సెస్ పై మీ అభిప్రాయాలను కామెంట్స్ రూపంలో తెలియజేయండి. పానీపూరి అమ్ముతూ.. యూనివర్సిటీ టాపర్ గా నిలిచిన యువతి!

# హైడ్రా స్పందించేనా..మైసమ్మ చెరువుకు విముక్తి లభించేనా..?




హైదరాబాద్ : చెరువు, నాలాలు కబ్జా చేసి నిర్మించిన అక్రమ నిర్మాణాలను వరుసగా కూల్చి వేస్తుండడంతో నేడు నగరంలో ఎక్కడ చూసి హైడ్రా పేరు వినిపిస్తోంది. దశాబ్దాలుగా కబ్జా కోరుల చేతిలో పడి కుంచించుకుపోయిన చెరువులకు పూర్వ వైభవం లభించనుందని పర్యావరణ ప్రేమికులు, సామాన్య జనం చర్చించుకుంటున్నారు. కూకట్?పల్లి నియోజకవర్గంలో రియల్టర్లు, కబ్జా కోరుల చేతిలో చిక్కుకుని 149 ఎకరాల అతి పెద్దదిగా పేరున్న మైసమ్మ చెరువు 83 ఎకరాలకు కుంచించుకుపోయింది. ఈ మధ్య మైసమ్మ చెరువును హైడ్రా కమిషనర్? రంగనాథ్? సందర్శించడం తో చెరువు పరిరక్షణకు హైడ్రా ఎటువంటి చర్యలు తీసుకుంటుందో అన్న చర్చ ప్రస్తుతం కూకట్?పల్లి లో హాట్? టాపిక్?గా మారింది. కూకట్?పల్లి మండల పరిధిలోని కూకట్?పల్లి, మూసాపేట్? గ్రామాల పరిధిలోని 53 ప్రైవేటు సర్వే నంబర్?లతో పాటు సర్వే నెంబర్? 893 ప్రభుత్వ సర్వే నంబర్? కలుపుకుని మొత్తం 149 ఎకరాల విస్తీర్ణంలో మైసమ్మ చెరువు ఉంది. కబ్జా కోరల్లో చిక్కుకున్న మైసమ్మ చెరువును రక్షించేందుకు హైడ్రా ఎటువంటి యక్షన్? ప్లాన్? చేపడుతుంది అన్న అంతుచిక్కని ఉత్కంఠత కూకట్?పల్లిలో ఉంది.

చెరువు సుందరీకరణలో మతలబు ఏంటి..?

మైసమ్మ చెరువులో సుమారు 20 ఎకరాల వరకు రాజీవ్?గాంధీ నగర్? కాలనీ వైపు కబ్జా కాగా మిగిలిన కొన్ని సర్వే నంబర్?లలో సైబర్?సిటి, వాసవి నిర్మాణ సంస్థలు అగ్రికల్చర్?ను నాన్? అగ్రికల్చర్? జాబితాలోకి మార్చుకుని భారి నిర్మాణాలను చేపడుతున్నారు. ఇదిలా ఉండగా మిగిలి ఉన్న మైసమ్మ చెరువును సుందరీకరించేందుకు వాసవి నిర్మాణ సంస్థ ముందుకు రావడంతో సీఎస్?ఆర్? కింద చెరువు సుందరీకరణ బాధ్యతలు జీహెచ్‌ఎంసీ, ప్రభుత్వం వాసవి నిర్మాణ సంస్థకు అప్పగించింది. మిగిలి ఉన్న చెరువు చుట్టు కట్టను ఏర్పాటు చేసి కట్ట పొడవునా భారీ పైప్?లైన్?లను ఏర్పాటు చేసి డ్రైనేజి నీటిని మళ్లించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఓ వైపు హైడ్రా చెరువులకు పూర్వ వైభవం తీసుకు రావాలని చూస్తుంటే హడావిడిగా మైసమ్మ చెరువు సుందరీకరణ పనులు చేపట్టడంలో మతలబు బాధపడటం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

నాలాను కలిపేశారు..

కాముని చెరువు నుంచి మైసమ్మ చెరువు వరకు 17 నుంచి 19 మీటర్లు (55 ఫీట్ల నుంచి 62 ఫీట్లు) వెడల్పు, 2.8 మీటర్ల (9.18 ఫీట్లు) లోతు ఉండాల్సిన నాలా ప్రస్తుతం 6 నుంచి 7 మీటర్లు (6 ఫీట్ల నుంచి 22 ఫీట్లు) వెడల్పు మాత్రమే ఉంది. కాముని చెరువు అలుగు నుంచి పారుతున్న నాలాను వాసవి నిర్మాణ సంస్థ భారీ రుకులను ఏర్పాటు చేసుకుని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. సహజ సిద్ధమైన నాలాను 6 నుంచి 7 మీటర్ల వెడల్పుతో కృతిమ నాలగా ఏర్పాటు చేసేందుకు వాసవి నిర్మాణ సంస్థ తమ ఒప్పందంలో రాసుకున్నట్టు, దానికి ఇరిగేష్?, జీహెచ్‌ఎంసీ అధికారులు ఒప్పుకున్నట్టు సమాచారం.

గుట్టు చప్పుడు కాకుండా ప్రభుత్వ భూమిని వేలం వేసిన గత పాలకులు..

మూసాపేట్? గ్రామం పరిధిలోకి వచ్చే మైసమ్మ చెరువు, కాముని చెరువు మధ్యలో కాముని చెరువు అలుగు కు ఆనుకుని సర్వేనెంబర్? 75 లో ఉన్న 1.5 ఎకరాల ప్రభుత్వ భూమి గత బీఆర్?ఎస్? హయాంలో వేలం వేశారు. సదరు భూమిని 75 వేల రూపాయలకు గజం లెక్కన వాసవి నిర్మాణ సంస్థ చేజిక్కించుకుంది. పక్కనే ఉన్న ప్రైవేటు సర్వే నంబర్?లలో వాసవి నిర్మాణ సంస్థ తమ వెంచర్?ను నిర్మాణ పనులను చేపడుతుంది. ఇదిలా ఉండగా వాసవి నిర్మాణ సంస్థ చేపడుతున్న ప్రైవేటు సర్వే నంబర్?లో ఇప్పటికి ధరణిలో వ్యవసాయ భూమిగానే దర్శనమిస్తుంది. భూమి బదిలి కాకముందే నిర్మాణ పనులు చక చక కొనసాగుతున్నాయంటే అధికారులు ఏ రేంజిలో వారికి వంత పాడుతున్నారో ఇట్టే అర్థం అవుతుంది. మైసమ్మ చెరువు ఎఫ్?టిఎల్? పరిధిలో నిర్మాణాలు చేపడుతున్న సైబర్?సిటి సైబర్?సిటి ఓరియాన, వాసవి సరోవర్? నిర్మాణ సంస్థలు తమ ఫ్లాట్?లను లేక్? వీవ్? పేరుతో విక్రయాలు ప్రారంభించారు. సీఎస్?ఆర్ కింద చెరువు సుందరీకరణ చేపడుతూ కోట్లాది రూపాయల వ్యాపారానికి తెరలేపారు.

### ప్రమాదం పొంచి ఉంది..

మైసమ్మ చెరువు ఆనుకుని వెలసిన రాజీవ్?గాంధీ నగర్? కాలనీ తెలంగాణ ఆవిర్భావానికి ముందు ఏర్పడింది. గత బీఆర్?ఎస్? ప్రభుత్వ హయాంలో ఒక్క సారిగా చెరువు ఎఫ్?టిఎల్? పరిధిలో వందలాది సంఖ్యలో నిర్మాణాలు వెలశాయి దీంతో చెరువు తో పాటు నాలాను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్న కున్న వారు తరచు వర్ష కాలంలో ముంపు సమస్యతో ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. గత రెండేండ్ల క్రితం కురిసిన భారీ వర్షాలకు రాజీవ్?గాంధీ నగర్?, సఫ్దర్?నగర్? కాలనీలో పూర్తిగా నీట మునిగి ప్రజలు ఇబ్బందులు ఎదురుకున్నరు. తెలంగాణ ఆవిర్భావానికి ముందు అప్పట్లో కాంగ్రెస్? ప్రభుత్వంలో ఏర్పడిన రాజీవ్?గాంధీ నగర్? 2012, 2024 మధ్య 12 ఏండ్ల కాలంలో రెండింతలు ఇండ్లు వెలిశాయి. ఈ ఇండ్లు పూర్తిగా మైసమ్మ చెరువును ఆక్రమించి నిర్మించినట్టు ఇరిగేషన్? అధికారులు హైడ్రా కమిషనర్?కు నివేదికను అందించారు.

## శ్రీ వజ్రగణపతి ఆలయం రాట మహోత్సవం
## వాకచర్ల కృష్ణ దంపతులచే పూజా కార్యక్రమం



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్):స్థానిక 23 వ వార్డు నందివాడ వారి వీధిలో శ్రీ వజ్ర గణపతి ఆలయం సాయి గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో జరుగనున్న 23 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం రాట మహోత్సవం వైభవంగా నిర్వహించారు.మాజీ కార్పొరేటర్ వాకచర్ల కృష్ణ, సూర్యకుమారి దంపతులు శాస్త్రోక్తంగా పూజ నిర్వహించారు.పురోహితులు బోడెం రవికుమార్ శర్మ పూజా కార్యక్రమం జరిగింది.వచ్చే నెల 7 వ తేదీ నుంచి గణపతి నవరాత్రులు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లుచేస్తున్నారు.కార్యక్రమంలో పొత్తూరి యతిరాజ్ సంపత్ కుమార్, పేరూరి మహేంద్ర, పేరకం వెంకట సీతారామ్,పొత్తుల వెంకట సత్యనారాయణ, భీమేశ్వరరావు, మిరియాల భాస్కర్,మద్దుల శ్రీనివాస్,చించినాడ తాతాజీ,పెరుమాళ్ళ సత్యనారాయణ,కందం సందీప్ ,రామకృష్ణ,మారడుగు సుబ్బయ్య,నాగుమిల్లి గుప్తా,కంకటాల రాము, పెరుమాళ్ళ గోపాల్,అనిల్,జ్యోతి రామ్,పొత్తూరి రేణుక,పేరకం అనంతలక్ష్మి,వాణి,గంగ,రేఖ, వెంకటలక్ష్మి,తులసి, విజయలక్ష్మి,రాధ,రాజక్క,నంబూరి రాధిక తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని ఆశీస్సులతో రాటా మహోత్సవం
## కార్యక్రమంలో పాల్గొన్న జక్కంపూడి రాజా...



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్):రాజమహేంద్రవరం పుష్కర ఘాట్ వద్ద ప్రతి ఏటా నిర్వహించే వినాయక ఉత్సవాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని అందుకు అనుగుణంగానే ఏర్పాట్లు చేస్తున్నా మని వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు. బుధవారం రాజమహేంద్రవరం పుష్కరాల రేవు వద్ద గణపతి నవరాత్రుల మహోత్సవాల సందర్భంగా రాజమహేంద్రవరం గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవ రాట ప్రతిష్ట కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జక్కంపూడి రాజాతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడుతూ గత 13 సంవత్సరాల కాలంగా రాజమహేంద్రవరం పుష్కర ఘాట్ నందు రాజమండ్రి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు. సెప్టెంబర్ 7వ తేదీన వినాయక చవితి కావడంతో ఆ రోజు నుండి స్వామివారి నవరాత్రి మహోత్సవాలు ప్రారంభమవుతాయని నవరాత్రి ఉత్సవాలకు ముందుగా ఏర్పాట్లు,ఇతర పనులు చేసేందుకు ఉత్సవ రాట కార్యక్రమానికి నేడు శ్రీకారం చుట్టమన్నారు. ఈ సంవత్సరం కూడా ప్రభుత్వ నిబంధనలను అనుసరించి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్త కుండా స్వామివారికి జరగాల్సిన పూజా కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించే విధంగా, భక్తులందరినీ ఆకర్షించే విధంగా రాజమహేంద్రవరం గణేష్ ఉత్సవ కమిటీ అన్ని ఏర్పాట్లు చేస్తుందన్నారు. గణనాథుని ఆశీస్సులు కరుణాకటాక్షాలు రాజమహేంద్ర వరం ప్రాంత పరిసరాల ప్రజలందరి మీద ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బైర్రాజు ప్రసాద్ రాజు, శ్రీ కన్య రాజు, కొమ్ముల సాయి, కరుణామయుడు శ్రీను,నీడిగట్ల బాబ్జి, కోడి కోట, కరుణామయుడు బోసు, అడపా అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ శ్యామలాంబ అమ్మవారి జాతర మహోత్సవం
### అమ్మవారిని దర్శించుకుని జాతర మహోత్సవాన్ని తిలకించిన డాక్టర్ గూడూరి శ్రీనివాస్



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్):స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామివారి మఠం వీధిలో శ్రీ శ్యామలాంబ అమ్మవారి 73వ జాతర మహోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. జాతర మహోత్సవానికి రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శ్రీ వెంకటేశ్వర మఠం వీధిలో వెలిసిన వేంచేసిన శ్రీ శ్యామలాంబ అమ్మవారిని శ్రీనివాస్ దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. శ్రీ శ్యామలాంబ అమ్మవారి ఉత్సవ కమిటీ నాయకులు డాక్టర్ గూడూరి శ్రీనివాస్ కు ఆలయ మర్యాదలతో సాంప్రదాయ రీతిలో ఘన స్వాగతం పలికి వేద పండితుల ఆచరివచనం ఇప్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్ స్థానిక ప్రజలకు అభివాదం చెప్పారు. శ్రీ శ్యామలాంబ అమ్మవారి కృపకు పాత్రులై ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. 73 సంవత్సరాలుగా నిర్విఘ్నంగా జరుగుతున్న శ్రీ శ్యామలాంబ అమ్మవారి జాతరలో డప్పు వాయిద్యాలు, గరగనత్యాలు, శక్తి వేషాలు, అఘోరాల ప్రదర్శన, కాళికాదేవి, శివుడి వేషధారణ తదితర వంటి జానపద నృత్య రూపకాలు విశేషంగా అలరించాయి. ఉత్సవ కమిటీ ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా అమ్మవారి జాతర మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి స్వాగతం తెలిపిన వారిలో ఉత్సవ కమిటీ ప్రెసిడెంట్ పిల్లా వెంకన్న, ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి వెల్లంకి జయరాం, వైస్ ప్రెసిడెంట్లు కుడిపూడి నాగేశ్వరరావు (నాగు), కంచుపల్లి శ్రీను, రాజాన భద్రరావు, హర్ష, రాజాన శేఖర్, వీరవల్ల శివ, యర్ర క్రాంతి, కోశాధికారి సుబ్రహ్మణ్యం, నాయకులు గొంతుకూరి అప్పారావు, కమిటీ యువకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించుకోవాలి



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్): వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని, ఎటువంటి వివాదాలకు తావు ఇవ్వకూడదని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ సూచించారు..వినాయక ఉత్సవాలకు సంబంధించి కొన్ని ముఖ్య విషయాలు వెల్లడించారు..జిల్లాలో విగ్రహాలు పెట్టుకుని పందిళ్లు, మండపాలు ఏర్పాటు చేసుకునేవారు పోలీసు అనుమతి తీసుకోవాలన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో అల్లర్లకు, ఘర్షణలకు తావు లేకుండా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాల పేరిట అశ్లీల నృత్యాలు, రికార్డింగ్ డ్యాన్సులు వంటివి జరిపినట్లయితే కారకులపై తగిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. పోలీస్, రెవెన్యూ శాఖల వారి ద్వారా ఏర్పాటు చేసిన సింగిల్ విండో సిస్టం ద్వారా అర్బన్ పరిధిలో మున్సిపల్ కమిషనర్ ఆఫీస్ నుంచి, రూరల్ పరిధిలో వారు తహసిల్దార్ వద్ద నుండి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. మండపం చుట్టుపక్కల ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, రాత్రి సమయాలలో కమిటీ సభ్యులు కచ్చితంగా మండపాలలో నిద్రించాలని అన్నారు.

# మిల్లర్ల వారీగా సేకరణ లక్ష్యాలను కేటాయించాలి

### సీ.ఎమ్.ఆర్ లక్ష్యాలను పూర్తి చెయ్యని మిల్లర్ల లక్ష్యాలను తగ్గించాలి
### : కలెక్టర్ పి ప్రశాంతి




రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్): రైతులకు కనీస మద్దతు ధరను అందించడమే లక్ష్యంగా వారి తరపున ఆలోచన చేసి వారి అభీష్టం ను అనుసరించి మిల్లులకు పంపడం, అదే క్రమంలో మిల్లు యొక్క సామర్థ్యం మేరకు మిల్లర్ల కు లక్ష్యాలు ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి తెలియ చేశారు. బుధవారం కలక్టరేట్ సమావేశ మందిరంలో ఖరీఫ్ ధాన్యం సేకరణ పై సమన్వయ శాఖల, మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులతో కలెక్టరు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించి మిల్లుల వారీగా నిర్దేశించిన ధాన్యం సేకరణ వివరాలు అసోసియేషన్ ప్రతినిధులకు ముందస్తుగా తెలియచెయ్యడం జరుగుతుందన్నారు. ఆయా మిల్లుల సామర్థ్యం అనుసరించి లక్ష్యాలను ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ధాన్యం సేకరణ సంబంధించి పౌర సరఫరాల శాఖతో పాటు రెవిన్యూ యంత్రాంగం కూడా భాగస్వామ్యం కావాలని ఆదేశించారు. మండల




అభివృద్ధి అధికారులు కూడా బాధ్యతలు చేపట్టాలని , మండల ప్రత్యేక అధికారులు కూడా క్షేత్ర స్థాయిలో పరిశీలించి, వాస్తవంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో గన్ని బ్యాగులను గుర్తించి నిర్ధారణ చేసుకోవాలని ఆదేశించారు. రైతులకి కనీస మద్దతు ధర కల్పించడమే ప్రభుత్వం యొక్క ప్రాథమిక బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. మిల్లర్లు బ్యాంక్ గ్యారెంటీలను అందజేయాలని పేర్కొన్నారు. ధాన్యం సేకరణ కోసం వినియోగించే వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ సౌకర్యం ఉండేలాగా రవాణా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రైస్ మిల్లు వద్ద ఎక్కువ సమయం వాహనాలు వేచి ఉండే అవకాశం లేకుండా ఆయా మిల్లర్లు తగిన ఏర్పాట్లను చేసుకోవాలని, హమాలీలను తగినంతగా సిద్ధం చేసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు మాట్లాడుతూ, ఈక్రాప్ బుకింగ్, ఈ పంట నమోదులను అక్టోబర్ ఒకటవ తేదీ లోగా పూర్తి చేయాలని అధికారులకు సూచనలు చేశారు. సమన్వయ శాఖలు ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు పరిశీలన చేయాలన్నారు. వాటిని ఆ మేరకు నిర్ధారణ చేసి నివేదిక అందజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, ఆర్డీవో కే ఎల్ శివ జ్యోతి, జిల్లా మేనేజర్ (పౌర సరఫరాల) టి. రాధిక, డి ఎస్ వో పి. విజయ భాస్కర్, డిసివో శ్రీరాములు నాయుడు, మార్కెటింగు ఏ డి ఎమ్ సునీల్ వినయ్, జిల్లా తూనికలు కొలతలు అధికారి కే. శ్యాముల్ రాజు, ఎఫ్ సి ఐ అధికారులు కే ఎస్ ఎన్ మూర్తి, జి రంజిత్, తూర్పు గోదావరి జిల్లా మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు గారపాటి బాబురావు, కర్రీ వెంకట రెడ్డి, కొవ్వూరు నుంచి సుంకవల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ తనిఖీల్లో 265 కేజీల గంజాయి స్వాధీనం
### -9 మంది అరెస్ట్.. బైకు స్వాదీనం
### ఏఎస్పీ పంకజ్ మీనా




చింతూరు, (శుభోదయం న్యూస్) :పోలీస్ తనిఖీల్లో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 265 కేజీల గంజాయి పోలీసులు స్వాధీనం చేసుకుని తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నట్లు ఏఎస్పీ పంకజ్ మీనా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి నిర్మూలనకై రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 100 రోజుల ఏక్షన్ ప్లాన్ లో భాగంగా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం చింతూరు సబ్ డివిజన్లో మోతుగూడెం మరియు చింతూరు పోలీస్ స్టేషన్ పరిదిలో వాహన తనిఖీలు ముమ్మరంగా నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా మూడు గంజాయి కేసులను నమోదు చేయడం జరిగిందని ఏఎస్పి తెలిపారు. ఓడిషా నుండి గోదావరిఖని, తెలంగాణాకు 20 కేజీల గంజాయిని అక్రమ రవాణా చేస్తున్న నిమ్మల మణికంఠ, ఓడిషా నుండి యదాద్రి భువనగిరి, తెలంగాణాకి 215 కేజీల గంజాయిని టి.ఎస్. 07యు.బి. 8576 కారులో ధీరావత్ గణేష్ లను చెక్ పోస్ట్ వద్ద, ఓడిషా నుండి పాలవంచ, తెలంగాణాకు తరలించడానికి సిద్దంగా ఉంచిన 30 కేజీల గంజాయిని చింతూరు బస్సు స్టేషన్ వద్ద అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. గంజాయితోపాటు ఒక మోటార్ సైకిల్ ను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ కేసులో చింతూరు మండలానికి చెందిన సోయం సందీప్, షేఖ్ హర్బజ్, కొర్స నవీన్, నారకొండ ప్రకాష్, మినప హరిప్రసాద్ లతో పాటుగా తెలంగాణాకు చెందిన సవలం ప్రకాష్ మరియు సానబోయిన శ్రావణ్ కుమార్ లను అరెస్ట్ చేశారు. పట్టుకున్న గంజాయి విలువ రూ .13,25,000/- .ఉంటుందన్నారు. చింతూరు సబ్ డివిజన్ పరిదిలో ముమ్మర వాహన తనిఖీలు నిర్వహించి గంజాయి రవాణాను అరికడతామని తెలిపినారు. ఈ సమావేశంలో చింతూరు సి.ఐ. గంజేంద్ర కుమార్, చింతూరు ఎస్సై శ్రీనివాసరావు మరియు మోతుగూడెం ఎస్సై గోపాలరావు పాల్గొన్నారు.

## నేటి నుంచి జి.జి.యు లో వాణి పథకంపై వర్క్ షాప్
### -బ్రోచర్ ఆవిష్కరించిన జి.జి.యు ఉపకులపతి



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్):అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసిటిఈ) ప్రారంభించిన వాణి పథకం పై గురువారం నుంచి రెండు రోజులపాటు గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం (జిజియు )ప్రాంగణంలోని గైట్ అటానమస్ కళాశాలలో వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని ఉపకులపతి డాక్టర్ యు. చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో దీనికి సంబంధించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యుత్ వాహనాల వేస్ట్ బ్యాటరీ నుంచి పర్యావరణం పై పడుతున్న ఇటీవల పరిణామాలు అనే అంశంపై జి. జి .యు. లోని పెట్రోలియం విభాగం ఆధ్వర్యంలో ఈ వర్క్ షాప్ జరుగుతుందని తెలిపారు. దీనికి దేశంలోనే ప్రఖ్యాతి చెందిన ధన్బాద్ లోని ఐఐటి ఐ.ఎస్.ఎం నుంచి, వెల్లూరులోని విఐటి నుంచి, విజయవాడలోని ఎస్ఆర్ఎం, ఫిక్కీ, హైదరాబాదులోని ఎన్.ఐ.ఆర్.డి.పి.ఎం ల నుంచి ప్రముఖులు హాజరై ఈ వర్క్ షాప్ లో కీలక ఉపన్యాసం ఇస్తారని చెప్పారు. అలాగే తూర్పుగోదావరి, విశాఖ, విజయనగరం జిల్లాల నుంచి విద్యార్థులు ,అధ్యాపకులు, పారిశ్రామికవేత్తలు ఈ వర్క్ షాప్ కు హాజరవుతారని చెప్పారు. కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ ఎం. శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ డాక్టర్ పి ఎంఎంఎస్ శర్మ, ప్రిన్సిపాల్ డాక్టర్ టి. జయానంద కుమార్, డీన్ డాక్టర్ ఎన్. లీలావతి, పెట్రోలియం విభాగాధిపతి మరియు వర్క్ షాప్ కోఆర్డినేటర్ ఎండి. అహమ్మద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

### రాజానగరం నియోజకవర్గంలో
## ఫారెస్ట్ అకాడమీ నెలకొల్పాలి..
### -రాజానగరం ఎమ్మెల్యే బత్తుల



రాజానగరం, (శుభోదయం న్యూస్):రాజానగరం నియోజకవర్గంలో ఎన్హెచ్ 16కి ఆనుకుని ఉన్న దివాన్చెరువు లో ఫారెస్ట్ అకాడమీ నెలకొల్పాలని ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ అటవీ సంరక్షణాధికారి చిరంజీవ్ చౌదరి (ఐ.ఎఫ్.ఎస్) కు వినతి పత్రం అందజేశారు. ఈ ప్రదేశం అటవీ ప్రాంతం కావడం వలన అనేక ప్రయోజనాలను అందిస్తుందని, దివాన్చెరువులో అందుబాటులో ఉన్న విశాలమైన స్థలం భవిష్యత్తులో విస్తరణకు అవకాశాలను అందిస్తుందన్నారు. ఇది అకాడమీ అభివృద్ధికి అనువైన ప్రదేశంగా మారుతుందని తెలియజేసారు. ఫారెస్ట్ అకాడమీని ప్రస్తుతం దివాన్చెరువులో ఉన్న స్థలంలో ఉంచవలసిందిగా కోరడం జరిగిందన్నారు. అలాగే రాజానగరం నియోజకవర్గంలో జూ పార్క్ కూడా ఏర్పాటు చేయాలనీ కోరారు.

## మేలైన యాజమాన్య పద్ధతులతో వరిఅధిక దిగుబడి..




కడియం, (శుభోదయం న్యూస్ ): కడియం మండలం దుళ్ల శివారు అయిలు సుబ్బారావు వ్యవసాయ క్షేత్రంలో బుధవారం రైతులతో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. దీనిలో పాల్గొన్న వ్యవసాయ అధికారిణులు కె.ద్వారకాదేవి, శాంతా ఆలివ్ లు మాట్లాడారు. ప్రస్తుతం వరి పంట సాగులో మితిమీరిన రసాయనక ఎరువులు వినియోగం జరుగుతుందన్నారు. దీని వల్ల పంటకు జరిగే నష్టం, రైతులకు కలిగే కష్టం వివరించారు. వరి సాగులో అధిక దిగుబడులు సాధించాలంటే యాజమాన్య పద్ధతులు అవలంబించాలన్నారు. ఈ పద్ధతి లో వేపపిండి వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. ఎకరాకు ఐదు కేజీలు వేప పిండి వినియోగించాల్సి ఉంటుందన్నారు. వేప ఇక్కలు తో తయారు చేసే ఈ పింపై కేజీ కేవలం రు 32 లుకు దొరుకుతుందన్నారు.ఐదు కేజీలు వేప పిండిని ఒక గుడ్డ లో మూట కట్టి తగిన నీటిలో 24 గంటలు నానబెట్టిన అనంతరం 100 గ్రాముల పాల ఇంగువాను కలిపి వరి పై పిచికారీ చేయాలని సూచించారు. నారు పోసిన 15 రోజుల తర్వాత నుంచి 20 రోజుల కోసారి పొట్ట దశ వచ్చే వరకు ఈ వేపపిండి ని వరిపై పిచికారీ చేయడం వల్ల ఎలాంటి చీడ పీడలకు అవకాశం లేకుండా పంటను కాపాడుతుందన్నారు. తక్కువ ధరకు లభించే ఈ వేపపిండి లోని చేదు గుణం వల్ల పురుగులు గుడ్లు పొదగడానికి దూరంగా వుంటాయని తద్వారా పంటకు ముందస్తు సెక్యూరిటీ వుంటూ అధిక దిగుబడులు సాధించవచ్చని రైతులకు సూచించారు.. అలాగే విలువైన రసాయనిక ఎరువులు వాడకం తగ్గి ఖర్చులు తగ్గుతాయన్నారు. రైతులంతా సేంద్రీయ యాజమాన్య పద్ధతుల్లో వరి సాగు చేసి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని ద్వారకా దేవి అన్నారు. అలాగే వేప పిండిని ఏ విధంగా కలపాలో ప్రత్యక్షంగా చూపించి వరి క్షేత్రంలో పిచికారి చేయించారు. అలాగే వేద భూమి సీఈఓ రత్నకుమారి మాట్లాడుతూ రైతులకు కేంద్ర ప్రభుత్వం, నాబార్డు ద్వారా ద్వారా అందించే పథకాలను, వాటికి సంబంధించి నియమ నిబంధనలు వివరించారు. అలాగే రైతులు తమ పంటల సాగులో ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారులకు వివరించారు. వరి పంట చేతి కొచ్చాక అమ్మకాలు లో పడరాని పాట్లు పడుతున్నామని అయిన కాడికి అమ్ముకోవాల్సివస్తుందని రైతులు వాపోయారు.దీనిపై ద్వారాకాదేవి స్పందిస్తూ ఎట్టి పరిస్థితుల్లో ను గిట్టుబాటు ధర ఉంటుందని , అలాంటి సమస్య రైతులకు వస్తే నేరుగా తనకు ఫోన్ చేయాలని తగిన చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండపల్లి పట్టియ్య, ఉప సర్పంచ్ తోకల శ్రీనివాస రావు, మాజీ ఉప సర్పంచ్ చిక్కాల రాముడు, మెంటర్ అయిలు లక్ష్మణ్, ఎల్.టు రమణ, సచివాలయం వ్యవసాయ, ఉద్యాన శాఖ ఉద్యోగులు రాజ్యలక్ష్మి, సరోజిని, ఐసీఆర్పీ లు, రైతులు పాల్గొన్నారు.

ఆంధ్రాలోకూడా హైడ్రాచట్టాన్నితేవాలి

# దళిత సంఘర్షణ సమితి



కావలి, (శుభోదయంన్యూస్): కావలిచెరువుఆక్రమణలను తొలగించి హైదరాబాద్ తరహా హైడ్రాచట్టాన్నితేవాలని దళిత సంఘర్షణసమితి జిల్లాఅధ్యక్షులు శెట్టిపల్లిమల్లి పేర్కొన్నారు. బుధవారం ఆర్‌డిఓకార్యాలయం వద్ద ధర్నానిర్వహించి ఆర్‌డిఓకి వినతిపత్రం అందచేసారు. ఈసందర్భంగా మల్లిమాట్లాడుతూ కావలిడివిజన్‌లో ఒకపద్ధతి ప్రకారం చెరువుభూములను రియల్ ఎస్టేట్ వారికి దారదత్తం చేస్తున్నారని తెలిపారు. భూస్వాములుచెరువు భూములనుఆక్రమించుకొని చెరువుభూములతో కోట్లాదిరూపాయలు దోచేస్తున్నారని తెలిపారు. కోవూరుపల్లిచెరువులో ఇటీవల కలెక్టర్ ఆదేశాలమేరకు విచారించగా ఐదుఎకరాలభూమి రెవెన్యూ, నీటి పారుదలశాఖ అధికారులసహకారంతో రియల్ ఎస్టేట్ వారు ఆక్రమణచేసినట్లు తెలిసిందనిచెప్పారు. రియల్ ఎస్టేట్ వారిపై గ్రామస్థులుఫిర్యాదు చేయగా 2 ఎకరాలుమాత్రమే ఆక్రమణకుగురైనట్లుతెలిపారన్నారు. మరలాకలెక్టర్‌నుసంప్రదించగా 3 ఎకరాలుచూపించారు. ఈవిధంగా ప్రతిచెరువు భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించుకొని వ్యాపారం చేస్తున్నారన్నారు. ఏపార్టీ అధికారంలోఉంటే ఆపార్టీ వారిదగ్గరచేరి వారిపనులు పూర్తి చేసుకొంటున్నారని తెలిపారు. పాపిరెడ్డి చెరువులో 19, 20 సర్వే నంబర్‌లో చెరువుభూములు 130 ఎకరాలుకాగా 30 ఎకరాలు మాత్రమే పాపిరెడ్డి చెరువువుందని 100 ఎకరాలు అన్యాక్రాంతమైందని తెలిపారు. డబ్బులుఉన్నవారు రెవెన్యూ అధికారులకు, ఇరిగేషన్ అధికారులకు డబ్బుఎరవేసి ఇళ్ళు కట్టుకొని ఉన్నారనితెలిపారు. అలాగే మందాడిచెరువుచుట్టూ వ్యాపారాలుచేస్తూ చెరువుకట్టకే బొక్కలుపెడుతున్నారని తెలిపారు. ఈవిధంగా పురిణి, ఇందూపూరు చెరువులు అదృశ్యమయ్యాయని తెలిపారు. రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు కుమ్మక్కై రాజకీయ నాయకులు చెప్పినట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. గెలిచిన శాసనసభ్యుని మాదిరిగానే ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యేతో మాట్లాడుకొన్నామని భూకబ్జాదారులు మాట్లాడుతున్నారని తెలిపారు. కావలిడివిజన్ లోగుంట లు,చెరువులు బతకనివ్వడంలేదన్నారు. కాబట్టి ఎక్కడ చెరువుఆక్రమించిన హైడ్రా చట్టంలాగా కఠినచట్టంతీసుకొని రావాలని కబ్జాదారులపట్ల కఠినంగావ్యవహరించాలని కోరారు. ఒకప్రణాళికరూపొందించి చెరువుభూములను కాపాడుతామని, రుద్రకోట చెరువులోగ్రావెల్ త్రవ్విన వారిపై కూడా చర్యలుతీసుకుంటామని ఆర్‌డిఓ తెలిపారు. ఈకార్యక్రమంలో సాదుప్రసాద్, శ్రీనివాసులు, జరుగుమల్లి దయాకర్, నారుబోయిన లక్ష్మి నర్సు, జరుగుమల్లి ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 30న సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటన ఖరారు



నరసరావుపేట (శుభోదయం న్యూస్) : : మండలంలోని జేఎన్టీయూ కళాశాల యందు ఈనెల 30న చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఎస్పీ శ్రీనివాసరావు అక్కడ పరిస్థితులను మరియు హెలికాప్టర్ దిగుడుకు సరైన ప్లేసును నిర్ణయించడం మరియు పరిశీలించడం జరిగింది.

## ఇద్దరి వ్యక్తులపై హత్యాయత్నం కేసు నమోదు

రెంటచింతల, (శుభోదయం న్యూస్): గత సోమవారం రాత్రి రెంటాల గ్రామంలో మద్యం సేవించిన ఇద్దరు వ్యక్తులు ఒక వ్యక్తిపై దాడి చేసి గాయపరిచిన ఘటనలో బాధితుడు ఫిర్యాదు మేరకు పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. మంచికల్లు గ్రామానికి చెందిన కె.అంజిరెడ్డి రెంటాల గ్రామానికి వచ్చిన నేపథ్యంలో మద్యం సేవించిన ఇరువురు వ్యక్తులు అతనిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఈ ఘటనలో బాధితుడు అంజిరెడ్డి ఫిర్యాదు మేరకు జనార్దన్ రెడ్డి, చెన్నారెడ్డి పై స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు.

మండల సర్వసభ్య సమావేశంలో

## పలు సమస్యలపై సమావేశంలో చర్చ



సిద్ధవటం, ఆగస్టు 28 (శుభోదయం న్యూస్ ): మండల పరిధిలోని సిద్ధవటం ఎంపీడీవో సభ ఆహ్వానంలో బుధవారం మండల అధ్యక్షురాలు జ్యోతి వెంకటమ్మ అధ్యక్షతన మండల సర్వేసభ సమావేశం జరిగింది ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికారి జవహర్ బాబు తహసిల్దార్ మురుషోదలి ఎంఈఓ విలియంబాబు అగ్రికల్చర్ ఏవో రమేష్ రెడ్డి డాక్టర్ శివకుమార్ ఏపీఎం వెంకటేశ్వర్లు ఏపీఓ నరసింహులు ఎలక్ట్రిసిటీ ఏఈ జయచంద్ర ఆర్డబ్ల్యూఎస్సీ మనసా ఎంపిటిసి సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి లక్ష్మీ రెడ్డి లక్ష్మీదేవి రమాదేవి మండల కోఆర్డినేటర్ శివయ్య కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ నూర్ భాషా గ్రామపంచాయతీ కార్యదర్శులు శాఖల




అధికారులు పాల్గొన్నారు మండల తాసిల్దార్ మాట్లాడుతూ సెప్టెంబర్ నెలలో జరిగిన రెవెన్యూ సదస్సులలో మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో మీ సమస్యలు అర్జీ రూపంలో ఇచ్చి సమస్యలు పరిష్కారం చేసుకోవాలని అలాగే ప్రతి నెల రాష్ట్ర ప్రభుత్వం అందించే టెన్షన్ అర్హులైన వారు రెండవ తేదీ లోపల తీసుకోవాలని ఆయన అన్నారు ఎంపీటీసీ సభ్యులు శివయ్య మాట్లాడుతూ మాధవరం గ్రామపంచాయతీలో బ్రహ్మంగారి మఠం వద్ద ఉన్న స్థలాన్ని కొంతమంది కన్యాక్రాంతం చేశారని సమస్య పరిష్కారం చేయాలని ఆయన అన్నారు అలాగే మండల తాసిల్దార్ మాట్లాడుతూ ఆ స్థలం గురించి కడప ఆర్డీవో పరిశీలించారని అది కోర్టు పరిధిలో ఉన్న స్థలాన్ని న్యాయస్థానంలో సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ఎవరు మాట్లాడకూడదని కోర్టు పరిధిలో ఉన్న అంశం సభలో మాట్లాడకూడదని ఆయన అన్నారు మాధవరం లో తాగునీటి సమస్య చాలా తీవ్రంగా ఉందని దీనిపై అధికారులు స్పందించాలని ఆయన కోరారు మండల సర్వే సమావేశం గత వారంలో కూడా వాయిదా పడిందని చిరంజీవి ఎస్ఐ బందోబస్తు ఏర్పాటు చేసి సమావేశం సజావుగా జరిగేటట్లు చేశారు.

# పరిశ్రమల సేఫ్టీ ఆడిటింగ్ కు అత్యంత ప్రాధాన్యత - కలెక్టర్ పి ప్రశాంతి



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్): పరిశ్రమల్లో జరుగుతున్న ప్రమాదాల నివారణకు జిల్లా స్థాయి భద్రత పర్యవేక్షణ కమిటీ సభ్యులు చురుకైన పాత్ర పోషించే క్రమంలో చెక్ లిస్టు రూపొందించుకుని క్షేత్ర స్థాయిలో కార్యాచరణకు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో పరిశ్రమల భద్రతపై సమన్వయ శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ పరిశ్రమలలో ప్రమాదాలు జరిగిన తర్వాత నివారణ చర్యలు చేపట్టడం కంటే ముందస్తుగానే ప్రమాదాల స్థాయిని గుర్తించి వాటి నివారణ కోసం తగిన చర్యలు తీసుకోవడం పై అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఇందులో భాగంగా జిల్లాస్థాయిలోని పరిశ్రమల భద్రత కమిటీ సభ్యులతో కూడిన బృందం వివిధ పరిశ్రమలను పరిశీలించి అక్కడ చేపడుతున్న రక్షణ తదితర అంశాలపై నివేదిక సిద్ధం చేయాలన్నారు. అగ్నిమాపక ప్రమాదాల నివారణకు సంబంధించి చేపడుతున్న చర్యలు విద్యుత్ సరఫరా పరంగా తీసుకుంటున్న జాగ్రత్తలు, గుర్తించిన లోటుపాట్లు. పై నివేదిక అందచేయాలని పేర్కొన్నారు. పరిశ్రమల ద్వారా ఉత్పత్తి అయ్యే వస్తువులు, రసాయనిక పదార్థాలు అందుకోసం వినియోగించే కెమికల్స్ ఇతర ప్రమాద కారక అంశాలను ముందుగా గుర్తించాలన్నారు. పరిశ్రమ స్థాపనలో భాగంగా చేపట్టవలసిన భద్రత చర్యలపై ప్రోటోకాల్ ప్రకారం రూపొందించిన ప్రాజెక్టు రిపోర్టులను పరిశీలించి ఆ మేరకు ఆయా కంపెనీ యాజమాన్యాలు చేపడుతున్న చర్యలపై కూడా అధ్యయనం చేయాలని ఆదేశించారు. కాలుష్య నివారణ సంబంధించి పర్యావరణ శాఖ, విద్యుత్ సరఫరా సంబంధించి విద్యుత్ శాఖ, అగ్రిమాపక ప్రమాదాల నివారణకు ఫైర్ విభాగం, కంపెనీ యాక్ట్ చట్టం ప్రకారం అమలు చేస్తున్న భద్రతాపరమైన చర్యలు, ప్రమాదాల సమయంలో వైద్య సహాయం దించేందుకు అందుబాటులో ఉన్న సేవలు, కార్మిక శాఖ ద్వారా పరిశ్రమలో పనిచేసే వారి సంక్షేమం కోసం చేపడుతున్న రక్షణ చర్యలు తదితర అంశాలను సమగ్రంగా సమీక్ష చేయాల్సి ఉందన్నారు. ఇందుకోసం సమన్వయ శాఖల అధికారులు బృందాలుగా ఏర్పడి జిల్లాలోని పరిశ్రమలను తనిఖీలు చేయాల్సిందన్నారు. తనిఖీల సందర్భంగా ఆయా పరిశ్రమల యాజమాన్యానికి మెరుగైన సూచనలు సలహాలు అందించి పరిశ్రమల పరిరక్షణ దిశగా అడుగులు వేయాల్సి ఉందన్నారు. పరిశ్రమ ద్వారా ఉత్పత్తి అయ్యే పదార్థాలు, వెలువడే రసాయన పదార్థాలు, ప్రమాద స్థాయి వంటి అంశాలపై సమగ్ర వివరాలు అందచేయాలని పేర్కొన్నారు.

### కంపెనీల సామాజిక బాధ్యత పై కలెక్టరు సమీక్ష:

స్థానికంగా ఏర్పాటు చేసిన పరిశ్రమల ద్వారా సి ఎస్ ఆర్ ద్వారా వివిధ పనులను చేపట్టడం ద్వారా ఆ ప్రాంతంలోని వారికి ఉపయుక్తంగా ఉండేలా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. పరిశ్రమలు ఉన్న ప్రాంతంలో కంపెనీ సామాజిక బాధ్యత కింద ప్రజల అవసరాలు, మెటల్ కూ పనులను చేపట్టేలాగా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. ఆయా కంపెనీలు స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కరించి పనులు చెప్పడం ద్వారా అక్కడి ప్రజలతో మమేకమయ్యే అవకాశం ఉందన్నారు. సి ఎస్ ఆర్ కింద పనులను చేపట్టడంలో నిధుల సమీకరణ కంటే ఆయా కంపెనీ యాజమాన్యాలే ప్రతిపాదన పనులను చేపట్టేలాగా చూడాలని స్పష్టం చేశారు. స్థానిక సమస్యలను గుర్తించి యాజమాన్యాలకు తెలియ జేయడం ద్వారా వాటినీ పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి అని స్పష్టం చేశారు. సి ఎస్ ఆర్ పర్యవేక్షణా కమిటి కి నిబద్ధత కలిగి పరిశ్రమల ఉండే ప్రదేశాల్లో ఆయా ప్రతిపాదిత పనులను చేపట్టాలన్నారు. అందుకు అనుగుణంగానే వారు ప్రణాళిక రూపొందించడం, రూట్ మ్యాప్ ప్రకారం అడుగులు వేయాలని కోరారు. నగదు చెల్లింపు కాకుండా పనులు చేపట్టే దిశగా వారిని ప్రోత్సహం అందించాల్సి ఉంటుందన్నారు. ఆమేరకు చేపట్టే పనులను కలెక్టరు ఆమోదం తోనే చేపట్టాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమ అధికారి జి రవిశంకర్, జిల్లా కార్మిక శాఖ అధికారి బిఎస్ఎన్ఎల్ వలి, సిపిఓ ఎల్ అప్పలకొండ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కే వెంకటేశ్వరరావు, జిల్లా అగ్నిమాపక అధికారి ఎం మార్టిన్ లూథర్ కింగ్, జిల్లా కాలుష్య నియంత్రణ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.హెచ్.ఎల్.సందీప్ రెడ్డి, పరిశ్రమల ప్రోత్సాహక అధికారి టీవీ సూర్య ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్టుల చైతన్య సభను జయప్రదం చేద్దాం



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): దళిత జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 27న హైదరాబాదులోని రవీంద్ర భారతిలో జరిగే దళిత జర్నలిస్టుల చైతన్య సభను జయప్రదం చేయాలని, దళిత జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం చేతుల మీదుగా చైతన్య సభ పోస్టలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కాశపోగు జాన్ మాట్లాడుతూ... దళిత జర్నలిస్టులకు సంక్షేమ పథకాల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, దళిత జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూములు కేటాయించాలని, అలాగే అక్రిడేషన్ కమిటీలో దళిత జర్నలిస్టుల ఫోరం సభ్యులను తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జగత్ ప్రకాష్, బండారు రాజు, గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ మీసాల ఎల్లేష్, వనపర్తి జిల్లా అధ్యక్షుడు ధనుష్, మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ, హైదరాబాద్ జిల్లా నాయకులు మూర్తి, రాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ కూటమి ని గెలిపించండి




హైదరాబాద్, (శుభోదయం న్యూస్): బాలానగర్ పరిశ్రమ హెచ్.ఏ.ల్ లో ఈ నెల 30వ తేదీన జరగబోయే ఎన్నికల్లో భాగంగా ఈరోజు హెచ్.ఏ.ల్ లో సౌత్ గేట్ వద్ద హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ గేట్ మీటింగ్ జరిగింది. యూనియన్ అధ్యక్షులు వేంకటాద్రి, హానరబుల్ ప్రెసిడెంట్ విజయప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ బాబు మాట్లాడతు గతం లో బి.యం.యస్ యూనియన్ నాయకులు ఇచ్చిన వాగ్దానాలు పూర్తి చేయటం లో విఫలమయ్యారని, గత ఎన్నికల్లో గెలిచిన తరువాత కార్మికుల సమస్యలు పరిష్కరించటం లో గోరంగా విఫలం చెందారని, 2 సంవత్సరాల 10 నెలలు కాలక్షేపం చేసి ఇప్పుడు మళ్ళీ ఓట్లు అడగడానికి వస్తున్నారు.కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండకట్టారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ మెనేజ్మెంట్ కు అనుకూలంగా వ్యవహరిస్తుంది అని కార్మిక చట్టాలను మార్చాలని చూస్తుంది అని వారు




తెలిపారు.హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ ను గెలిపిస్తే కార్మికులు ఎదురుకుంటున్న సమస్యల ను యాజమాన్యం తో చర్చించి పరిష్కరిస్తామని, రాబోయే 2027 వేజ్ రివిజన్ ను మంచిగా చేస్తామని.హైదరాబాద్ లోకల్ డివిజన్లో ఉన్న కార్మికుల సమస్యలు,మహిళా కార్మికుల సమస్యల తో బాటు ఫిసికల్ హ్యాండీక్యాప్డ్ ఎంప్లాయిస్ ప్రాబ్లెమ్ సాల్వ్ చేస్తామని వాగ్దానం చేసారు.సీనియర్ నాయకులు శాస్త్రి, బి.యన్.సుదర్శన్, సుబ్రహ్మణ్యం మాట్లాడుతు ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ ను ఈ ఎన్నికల్లో మషాల్ గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గణేష్, సిబ్గతుల్లాహ్, ప్రవీణ్, చందర్రావు నాయక్,సురేష్,రాంచందర్, వెంకటపతి,అన్వర్, జోగారావు, సునీత,లత,నీలవేణి,బాబీ,సుధీర్,కుతాది కృష్ణా,అనిల్ రెడ్డి,గ్యానేశ్వర్,కృష్ణా బాబు, సుందర్రాజు, అశోక్, ప్రభాకరరెడ్డి ఆంజనేయులు, నాగార్జున,సింహాచలం,వెంకటేష్,రాఘవేంద్ర,షకూర్,పురుషోత్తం,నవీన్, శ్రీకాంత్, విజయలక్ష్మి,షాబుద్దీన్, దీప్రాజ్,రమణ,అజయ్,ఇతర కార్యవర్గ సభ్యులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న

## ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి



రామగుండం ఆగస్టు .28(శుభోదయం న్యూస్)...బుధవారం రామగుండం ఎన్టిపిసి జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ లో గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి రామగుండం మండల స్థాయి క్రీడా పోటీలకు ముఖ్యఅతిథిగా హాజర ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ సీఎం రేవంత్ రెడ్డి చోరవత



హైదరాబాదులో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయ తలపెట్టారని అన్నారు, అంతేకాక రాష్ట్రంలో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడా పోటీలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చారని అన్నారు, ప్రతి నియోజకవర్గ పరిధిలో క్రీడలను ప్రోత్సహించేందుకు మినీ స్టేడియంలను ఏర్పాటు చేయనున్నామని అన్నారు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో షాప్ చైర్మన్ బాధ్యతలు చేపట్టి క్రీడలను ప్రోత్సహించా నని అన్నారు ,విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లో రాణిస్తూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులుగా ఎదగాలని అన్నారు, క్రీడల్లో పాల్గొనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందని తెలిపారు, బుధవారం జరిగిన క్రీడా పోటీలలో రామగుండం ఈస్ట్ రామగుండం వేస్ట్ జోన్ ల తోపాటు అంతర్గాం పాలకుర్తి మండలాలకు చెందిన బాల బాలికలు అండర్ 14 అండర్ 17 విభాగాలలో కబడ్డీ కోకో వాలీబాల్ క్రీడా పోటీల్లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో , ఎన్టిపిసి జెడ్పీ స్కూల్ హెడ్మాస్టర్ జయరాజ్, జీడీకే బాలికల హై స్కూల్ హెడ్మాస్టర్ జింక మల్లేశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్ వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## పెద్దపల్లి జిల్లా మెంబర్షిప్ డ్రైవ్ కన్వీనర్ గా సోమారపు లావణ్య నియామకం



గోదావరి (శుభోదయంన్యూస్): మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వం లో జాతీయఅదేక్ష్యులు నడ్డగారి అదేక్షతన సెప్టెంబర్ 2 నుంచి బీజేపీ మెంబర్ షిప్ డ్రైవ్ ప్రారంభం కానున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం లో కూడా అత్యధిక మెంబెర్ షీప్ నమోదుచేసుటకూ ,పార్టీ బలోపేతానికి తెలంగాణ మహిళ మోర్చా తరపున ఈ రోజు శిల్ప రెడ్డి పెద్దపల్లి జిల్లా మెంబర్షిప్ డ్రైవ్ కన్వీనర్ గా సోమారపు లావణ్య ని నియమిస్తూ పత్రిక ప్రకటన విడుదలచేయడం జరిగింది. సోమారపు లావణ్య మాట్లాడుతూ తన పై నమకం ఉంచి బాధ్యతలు ఇచ్చినందుకు రాష్ట్ర అదేక్ష్యులు కిషన్ రెడ్డి కి, దుగ్యాల ప్రదీప్ కి పెద్దపల్లి జిల్లా అదేక్ష్యులు సునీల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు

## ఆర్ జి 1 ఏరియాలో 9 మందికి కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వుల అందజేసిన జియం లలిత్ కుమార్



గోదావరి (శుభోదయంన్యూస్): ఆర్ జి 1 జియం కార్యలయంలో మెడికల్ ఇన్ వాలిడేషన్ మరియు చనిపోయిన డబ్ల్యూ ఏ ఉద్యోగుల డిపెండెంట్స్ 9 మందికి కారుణ్య నియామక ఉద్యోగ ఉత్తర్వులు ఆర్ జి 1 జనరల్ మేనేజర్ జియం లలిత్ కుమార్ చేతుల మీదుగా అందించటం జరిగింది. ఈ సంధర్భాన్ని పురస్కరించుకొని ఆర్ జి 1 జనరల్ మేనేజర్ జియం లలిత్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి సిఎం.డి శ్రీ ఎన్. బలరాం చొరవతో త్వరితగతిన కారుణ్య నియామక ఉత్తర్వులు అందించటం జరిగిందని అన్నారు. మెడికల్ బోర్డ్ కు దరఖాస్తు చేసున్న వారు వెంటనే అన్ ఫిట్ అవటం ఆ వెంటనే వారి కుటుంబ సభ్యులలో డిపెండెంట్ కింద పోస్టింగ్ అందించటం త్వరిత గతిన అవుతుందని అన్నారు. వీరికి ఆర్ జి 1 ఏరియాలో పోస్టింగ్ ఇవ్వటం జరుగుతుందన్నారు. అతి తక్కువ సమయంలో వీరికి పోస్టింగ్ ఇవ్వటం జరిగిందని అన్నారు. జాయిన్ కాబోవు ఉద్యోగులు ఇప్పటి పరిస్థితులకు అనుకూలంగా పని నైపుణ్యాన్ని మెరుగుపరచుకొని కంపెనీ పురోభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. సింగరేణి భవిష్యత్ యువ ఉద్యోగుల చేతులలో ఉందని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా పనియే ప్రత్యేక్ష దైవంగా భావించి తమ విధులకు హాజరు కావాలని, అదే విధంగా ఇట్టి ఉద్యోగ అవకాశం కల్పించిన తల్లి , తండ్రులను గౌరవించాలని సూచించారు ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం, సిఎంఒఏఐ ప్రతినిధి క్రాంతి కుమార్, సీనియర్ పిఒ శ్రావణ్ కుమార్, ఎఐటియుసి ప్రతినిదులు రాజు, రంగు శ్రీను, ఏరియా సేఫ్టీ అధికారి భైద్య, ఏజంట్ చిలుక శ్రీనివాస్, అధికారులు, దాసరి వెంకటేశ్వర్ రావు, కుమారస్వామి, రవీందర్ రెడ్డి, ఆంజనేయులు, ప్రభాకర్ ఇతర అధికారులు, పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు రెయిన్ కోట్లను పంపిణీ



గోదావరి (శుభోదయంన్యూస్): మున్సిపల్ కార్మికులకు అందించే అన్ని ప్రయోజనాలను వర్తింప జేస్తున్నామని నగర మేయర్ బంగి అనిల్ కుమార్ అన్నారు. క్షేత్ర స్థాయి సిబ్బందికి బుధవారం రెయిన్ కోట్లను పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో



ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు పని ముట్లు , రక్షణ సామగ్రి , చెప్పులు , కొబ్బరి నూనె , బెల్లం , దుస్తులు క్రమం తప్పకుండా ప్రతి ఏటా ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ సి . హెచ్ , శ్రీకాంత్ , కార్పొరేటర్లు మహంకాళి స్వామి , బొంతల రాజేష్, ముస్తఫా , నాయకులు పాతపెల్లి ఎల్లయ్య , పెద్దెల్లి ప్రకాష్ , మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మురళీధర్ రావు, యాకయ్య , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు. కాగా అంతకు ముందు మెప్మా సిబ్బందితో సమావేశం నిర్వహించి ఈ నెల 31 న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , ఐ టి, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా గోదావరి ఖని చౌరస్తాలో స్వశక్తి మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నందున లబ్దిదారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యేలా చూడాలని మేయర్ , కమిషనర్ కోరారు.

## బషీర్ బాగ్ విద్యుత్ అమర వీరులకు మరణం లేదు

### వై.యాకయ్య ,జిల్లా కార్యదర్శి



రామగుండం: , (శుభోదయం న్యూస్)సిపిఎం పార్టీ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో బషీర్ బాగ్ విద్యుత్ అమరవీరుల చిత్రపటాలకు నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వై.యాకయ్యా మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రపంచ బ్యాంక్ ఏజెంట్ గా వ్యవహరించారని అన్నారు. ఇందులో భాగంగా విద్యుత్ ఛార్జీల బారాలు ప్రజలపై మోపడంతో దానికి నిరసనగా సిపిఎం పార్టీ మరియు వామపక్ష పార్టీలను ఇతర పార్టీలను కలుపుకుని పెద్ద మొత్తంలో పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని హైదరాబాద్ లోని బషీర్ బాగ్ లో చేసిన పోరాటంలో పోలీసుల కాల్పుల్లో ముగ్గురు కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయారని, వేల మంది గాయాలపాలైనారని అన్నారు. ఆ పోరాటానికి తలొగ్గిన చంద్రబాబు నాయుడు విద్యుత్ ఛార్జీలు తగ్గించారని అప్పటి నుంచి ఇప్పటి వరకు మళ్ళీ విద్యుత్ ఛార్జీలు పెంచే ప్రయత్నం ఏ ప్రభుత్వం చేయలేదని అన్నారు. కానీ ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రైవేటు పరం చేస్తుందని అన్నారు. అంతే కాకుండా మిగిలిన ప్రభుత్వ రంగాన్ని కూడా ప్రైవేటు సంస్థలకు కేంద్రం అప్పచెప్పుతుందని అన్నారు. దీన్ని వ్యతిరేకించాల్సిన అవసరం మన అందరం ఉందని అన్నారు. బషీర్ బాగ్ విద్యుత్ అమరవీరుల పోరాటం మరువలేనిదని ఆ పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులువేల్పుల కుమారస్వామి, ఎ.మహేశ్వరి,మరియు నాగమణి,కట్ల శివ,బొజ్జ సతీష్,క్రాంతి,భాగ్య,అనూష,గీత, రమ,స్వరూప,లింగయ్య, రాము,సాగర్,శివ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ రామగుండం ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు







రామగుండం (శుభోదయంన్యూస్): రామగుండము పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ ఆవరణలో ఉచిత హెల్త్ క్యాంప్ ను లయన్స్ క్లబ్ రామగుండం సౌజన్యంతో పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) హెల్త్ క్యాంపును ప్రారంభించి, ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ... అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడు విధినిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని, ట్రాఫిక్ సిబ్బంది ట్రాఫిక్ విధులు నిర్వహిస్తూ దుమ్ము, దూళి, వెహికల్ పొల్యూషన్ కి గురి కావడం జరుగుతుంది అని అన్నారు. కావున ఆరోగ్యంపై అవగాహన ఎంతో ముఖ్యమని, అధికారులు, సిబ్బంది ఆరోగ్యం పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు దినచర్య, జీవన విధానం మిగతావారితో పూర్తి భిన్నంగా ఉంటుందని, ఇందుకుగానూ మన ఆరోగ్య పరిరక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకొనక తప్పదని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాధులు ఎంతో వేగంగా విస్తరిస్తున్నాయని వ్యాధుల బారిన పడకుండా బారినపడకుండా ఉండేందుకు తగిన ఆరోగ్య సూచనలు పాటిస్తే ఎంతో మంచిదని మనం తీసుకునే అన్ని రకాల ఆహార పదార్థాల విషయం లో జాగ్రత్తగా తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో ఎంతో అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో కలవని 40 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు ప్రతి మూడు నెలలకు ఒకసారైనా మన ఆరోగ్యం కోసం డాక్టర్లను సంప్రదించి మందులు వాడే దానికంటే ముందు జాగ్రత్తలు తీసుకోవడం చాలా మంచిదని సూచించారు. వైద్య సేవలు అందించిన డాక్టర్లకు, మరియు ముఖ్యంగా వైద్య శిబిరాన్ని నిర్వహించడంలో ఉదారత చూపిన లయన్స్ క్లబ్ వారికీ పోలీస్ కమిషనర్ కృతజ్ఞతలు తెలిపినారు. సిబ్బంది కి టెస్ట్, డెంటల్ సమస్యలు, ఆర్థోపెడిక్, బీపీ, షుగర్, ఈసీజీ, అనుభవజ్ఞులైన డాక్టర్లచే వైద్యపరీక్షలు నిర్వహించారు. పోలీసు అధికారులు సిబ్బంది 300 మంది వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగినది. సిబ్బంది ఆరోగ్యం మరియు సంక్షేమం పట్ల సిపి తీసుకుంటున్న శ్రద్ధ విశేషమైనదని, ఉచిత మెడికల్ క్యాంప్ ను ఏర్పాటు చేసినందుకు అధికారులు, సిబ్బంది సిపి కి ధన్యవాదాలు తెలిపినారు ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర, ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, ఏ ఆర్ ఏసీపీ లు ప్రతాప్, సురేంద్ర, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్, ఆర్ఐ లు దామోదర్, మధు, శ్రీనివాస్, సంపత్, వామన మూర్తి లు, లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మల్లికార్జున్, జోన్ చైర్మన్ కె రాజేందర్. సెక్రటరీ ఎల్లప్ప, ట్రెజరర్ గోవర్ధన్ రెడ్డి, డాక్టర్స్ కె. లక్ష్మి ప్రసాద్ ఎండీ జనరల్ , కె. గోపి కృష్ణ,శ్రీకాంత్ నాగి రెడ్డి ఆర్థో, దుర్గ ప్రసాద్, మల్లికార్జున్ డెంటల్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లగుంట పోచ లింగం మరియు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది, హెూంగార్డు సిబ్బంది పాల్గొన్నారు.

## ఖమ్మంలో పర్యటించి, పలు వివాహ శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ ఎంపీ నామ



ఖమ్మం జిల్లా ప్రతినిధి, ఆగస్ట్ 28, (శుభోదయం న్యూస్ ):బీ.ఆర్.యస్ మాజీ లోక్ సభ పక్ష నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బుధవారం నాడు ఖమ్మం జిల్లాలో పర్యటించారు అందులో భాగంగా ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామానికి చెందిన మల్లీడి నిర్మల-వెంకటకోటయ్య ల కుమార్తె వివాహం బుధవారం సాయంత్రం జరగనుండగా వారి నివాసానికి వెళ్లిన నామ నాగేశ్వరరావు వారి సతీమణి నామ చిన్నమ్మ పెళ్లి కుమార్తెను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అలానే అక్కడ నుండి యస్.ఆర్ గార్డెన్స్ నందు జరుగుతున్న మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం గారి మనువడు వెంకటసాయి అఖిల్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం హెూటల్ యస్ పార్క్ నందు జరుగుతున్న వడ్లమూడి వెంకట్రావు, మాలతిల కుమార్తె అభినయ వివాహ నిశ్చితార్థ వేడుక కార్యక్రమానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో ఆయన వెంట ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణు, మాజీ ఎంపీపీ బెల్లం ఉమ, కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్, మేళ్లచెర్వు వెంకటేశ్వరరావు, అడ్వకేట్ పోట్ల మాధవరావు, కోలేటి ప్రభాకర్ రావు, నామ రామారావు, నామ సుధాకర్, రావూరి కోటేశ్వరరావు, రావూరి మాధవరావు , ఉన్నం అప్పారావు , నన్నక నాని , బిఆర్ఎస్ నాయకులు జొన్నలగడ్డ శ్రీధర్, గుడిబోయిన దర్గయ్య, శంకర్, కూరపాటి నరేందర్, మల్లేడు కృష్ణయ్య గొర్రాజు శంకర్రావు, మోరంపూడి ప్రసాద్, నాగసాయి, నగేష్, పిల్లి చిన్ని కృష్ణ, లింగరాజు, దిశ కమిటీ మాజీ సభ్యులు చింతలచెర్వు లక్ష్మి, పార్టీ మహిళా నాయకులు సకీనా, చిత్తారు ఇందుమతి, నామ సేవాసమితి సభ్యులు పాల్వంచ రాజేష్ ,రేగళ్ల కృష్ణప్రసాద్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## డ్యూటీ సమయంలో ప్రైవేట్ ప్రాక్టీస్ చేస్తే కఠిన చర్యలు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో ( శుభోదయం న్యూస్): డ్యూటీ సమయంలో ప్రైవేట్ ప్రాక్టీస్ చేసే ప్రభుత్వ వైద్యుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో డిప్యూటీ సివిల్ సర్జన్ గైనకాలజి స్పెషలిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ అయేషా ఉస్మాన్ గత 8 నెలల నుంచి విధులకు సరిగ్గా హాజరు కాకుండా ముందస్తు అనుమతి లేకుండా సెలవులు వినియోగించుకోవడం గమనించామని గత 8 నెలలో ఆ డాక్టర్ ఒక రోజు కూడా రెసిడెంట్ డాక్టర్ గా 24 గంటల డ్యూటీ నిర్వహించలేదని తెలిపారు. ఎమర్జెన్సీ సేవలలో విధులు నిర్వహించే వైద్యురాలు విధుల పట్ల చూపుతున్న నిర్లక్ష్యాన్ని పరిగణలోకి తీసుకుంటూ డిప్యూటీ సివల్ సర్జిన్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ గైనకాలజిస్టులు వారికి కేటాయించిన డ్యూటీ సమయంలో ఆస్పత్రులలో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని ప్రభుత్వ ఆసుపత్రులలో డ్యూటీ సమయంలో ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే వైద్యుల పట్ల చాలా కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమం



హైదరాబాద్, (శుభోదయం న్యూస్ ): చైతన్య స్పందన, చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ యొక్క సామాజిక సేవా క్లబ్, మియాపూర్ పోలీస్ స్టేషన్‌లోని షీ-టీమ్స్ సహకారంతో, పాపిరెడ్డి కాలనీలోని శారద విద్యా నికేతన్ హైస్కూల్‌లో “అభయ” ఆత్మరక్షణ శిక్షణను నిర్వహించారు. ఈ ఈవెంట్ 70 మంది విద్యార్థులకు అవసరమైన స్వీయ-రక్షణ నైపుణ్యాలతో సన్నద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది, వీటిలో నిరోధించడం, తప్పించుకోవడం మరియు రక్షణ కోసం రోజువారీ వస్తువులను ఉపయోగించడం వంటివి ఉన్నాయి. షీ టీమ్‌లోని ఇన్‌చార్జి ఏఎస్ఐ రాజు, హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య, పోలీస్ కానిస్టేబుళ్లు శివకుమార్, రామ్ చంద్రయ్య, కానిస్టేబుల్ సాయి కిరణ్, ఉమెన్ కానిస్టేబుల్ జంగమ్మ, శిక్షకులు రవితేజ, తమిళ్ సెల్వన్‌లతో కలసి నిజమైన ఆచరణాత్మక సలహాలు అందించారు. ప్రపంచ పరిస్థితులు. విద్యార్థి ప్రెసిడెంట్ యస్వంత్ సింహతో పాటు ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు డాక్టర్ వాణి మరియు డాక్టర్ కౌస్తుబా శారీరకంగా మరియు మానసికంగా ఆత్మరక్షణ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు, విద్యార్థులు అప్రమత్తంగా మరియు ఆత్మవిశ్వాసంతో ఉండాలని కోరారు. శిక్షణా కార్యక్రమంలో విద్యార్థుల ఎంతో శ్రద్ధ గా పాల్గొన్నారు. వారిలో చాలామంది సురక్షితంగా భావించారు. సురక్షితమైన వాతావరణాన్ని పెంపొందించడానికి మరియు యువతలో స్థితిస్థాపకతను పెంపొందించడానికి చైతన్య స్పందన చేస్తున్న ప్రయత్నాలలో ఈ సంఘటన మరో మైలురాయిని సూచిస్తుంది అని నిర్వాహకులు తెలిపారు.

## సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మల్లం వెంకటేశం ఏకగ్రీవంగా ఎన్నిక



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో (శుభోదయంన్యూస్): సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ ఆదేశాల మేరకు బుదవారం జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సురా స్రవంతి మల్లం వెంకటేశం కు నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా మల్లం వెంకటేశం మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ కు మరియు జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు కు రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ కు జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ కు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సురా స్రవంతి కు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా మల్లం వెంకటేశం మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల నుంచి సహకారం లభించడం లేదన్నారు అధికారుల్లో జవాబుదారితనం కొరవడిందన్నారు సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఆ వ్యక్తికి కోరిన సమాచారం అందించాల్సిన బాధ్యత ఆయా అధికారులపై ఉందన్నారు నిర్ణీత సమయంలోపు అందించకపోతే అప్పిలేట్ అధికారికి అప్పీల్ చేసుకోవచ్చున్నారు ఇక్కడా స్పందన రాకపోతే రాష్ట్ర సమాచార చట్టం చీఫ్ కమిషనర్ కు అప్పీల్ చేసుకోవాలన్నారు కమిషన్ స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటుందన్నారు సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును నిరాకరించే అధికారం ప్రభుత్వ వ్యవస్థలో ఏ శాఖ అధికారికి లేదన్నారు సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సురా స్రవంతి మాదగోని శ్రీనివాస్ గౌడ్ పందుల రాజు గౌడ్ బత్తుల మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

# కనుల పండుగగా భవన నిర్మాణ శంకుస్థాపన





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 28, (శుభోదయం న్యూస్ ):సేవ్ భద్రాద్రి ఆధ్వర్యంలో వరద బాధితుల సౌ0రక్షణార్థం సేవ్ భద్రాద్రి ఆధ్వర్యంలో సేకరించిన విరాళాలతో ఈరోజు బుధవారం సుమూర్తాన అభయాంజనేయ స్వామి దేవస్థానం ప్రాంగణంలో నిర్మించు తలపెట్టిన మల్టీ పర్పస్ భవన నిర్మాణాన్ని సేవ్ భద్రాద్రి కమిటీ అధ్యక్షులు. పాకాల దుర్గాప్రసాద్. దంపతులు ఘనంగా ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్థిరస స్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయే ఓ మంచి కార్యక్రమం శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి మనిషిలోను మానవత్వం సేవాభావం పెరగాలని ఆయన కోరారు అప్పుడు. అనేక వర్గాల ప్రజలకు వివిధ రకాల సేవలు చేసి అవకాశం ప్రతి ఒక్కరికి లభిస్తుందని అట్టి మానవత్వంతోనే ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు దంపతులు పాల్గొని సేవ్ భద్రాద్రి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవాభావ కార్యక్రమాలకు తాను సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నానని ఆయన చెప్పారు కన్నుల పండుగగా జరిగిన ఈ శంకుస్థాపన వేడుక కార్యక్రమంలో దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ వీరస్వామి భద్రాచలం అభయాంజనేయ టెంపుల్ కార్యనిర్వహణ అధికారి సుదర్శన్ రావు పట్టణ ప్రముఖ వైద్యులు సుదర్శన్ రావు. మారుతి నర్సింగ్ అకాడమీ చైర్మన్ .ఎస్ఎల్ కాంతారావు. రోటరీ క్లబ్ అధ్యక్షులు రాధా బాలాజీ .పూర ప్రముఖులు హరిచంద్ర నాయక్. అడుసుమిల్లి జగదీష్ .ప్రభాకర్ గుప్తా. ఎల్ ఎం బి సూర్యనారాయణ. తిప్పన సిద్ధులు. చవా లక్ష్మీనారాయణ. స్థానిక పట్టణ ఎస్సై రామకృష్ణారెడ్డి. కురిసేటి శ్రీనివాసరావు. కుంజా ధర్మారావు. పూణెం కృష్ణ. వీరభద్రం. రమేష్ దాసరి శేఖర్. సేవ్ భద్రాద్రి కమిటీ ఉపాధ్యక్షులు చారి గుళ్ళ శ్రీనివాసరావు. ట్రెజరర్ షేక్ అజీమ్ . సోమశేఖర్. రెడ్డి. చంద్రశేఖర్. ముని కేశవ్. కంచాల రాజారాం. సంతోష్. అల్లం నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## రోగులకు నాణ్యమైన సేవలు అందించాలి

శంకర్‌పల్లిలో డా. లలిత సంతాన సాఫల్య కేంద్రం ఆసుపత్రిని ప్రారంభించిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



శంకర్‌పల్లి: ఆగస్టు 28: (శుభోదయం న్యూస్): పేదలు, మధ్యతరగతి వారిని దృష్టిలో ఉంచుకొని రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. బుధవారం శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ లలిత ఆసుపత్రిని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రి యాజమాన్యం వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా దృక్పథంతో సేవలందించాలని




తెలియజేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులను ముందుగా ప్రేమగా పలకరించి, అనంతరం వారి సమస్యలను తెలుసుకొని సేవలందించాలని సూచించారు. వైద్యో నారాయణి హరి అంటారని, కనిపించే డాక్టర్లే దేవుళ్ళతో సమానమని పేర్కొన్నారు. డాక్టర్ లలిత మాట్లాడుతూ సంతానం లేని దంపతులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అనుభవజ్ఞులైన వైద్య నిపుణులచే అత్యుత్తమ ఫలితాలను అందిస్తున్న సంతాన సాఫల్య కేంద్రాన్ని పట్టణ ప్రజల కొరకు ప్రారంభించామన్నారు. సంతానం లేని దంపతులకు అత్యుత్తమ ఫలితాలను అందిస్తున్న మొట్టమొదటి ఆసుపత్రిని పట్టణంలో నెలకొల్పామన్నారు. హార్మోన్ల పరీక్షలు, అత్యాధునిక ఆండ్రాలజీ ల్యాబ్, ఎండోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, (ఐయుఐ) ఇంట్రా యూట రైన్ఇన్ సెమినేషన్, ఐవిఎఫ్ ఈటి (ఇన్ విట్రో ఫర్టిలైజేషన్ ఎంబ్రయో ట్రాన్స్ ఫర్), ఐసి ఎస్ఐ (ఇంట్రా సైటోప్లాస్మిక్ స్పెర్మ్ ఇంజక్షన్), అండాలను నిల్వ చేయడం, అండ దానం వంటి సేవలను మా ఆసుపత్రి అందిస్తుందని తెలియజేశారు. ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ లలిత శ్రీనివాసులు ఎమ్మెల్యే యాదయ్య ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే యాదయ్య... డాక్టర్ లలిత శ్రీనివాస్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్, మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, మాజీ జెడ్పిటిసి గోపాల్ రెడ్డి, కౌన్సిలర్లు సంతోష్ రాథోడ్, చంద్రమౌళి, కమల మధు, సవిత చిరంజీవి, చెన్న నాయక్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంధకారంలో అడ్డగూడూర్ మండల మర్రిగడ్డ ఎస్సీ కాలనీ ....

కాలనీల్లో నిలిచిన వీధి దీపాలు

పట్టించుకోని పాలన ప్రత్యేక అధికారులు....



అడ్డగూడూర్ ( శుభోదయం న్యూస్): అడ్డగూడూర్ పట్టణ కేంద్రంలో గల మర్రిగడ్డలోని ఎస్సీ కాలనీలో గల కరెంట్ స్తంభాలకు వెలగాల్సిన కరెంట్ బల్బులు గత వారం పది రోజులుగా వెలుగడం లేదు.ఏదో ఒక స్తంభం దగ్గరే బల్బు పోయిందనుకుంటే ఆ పక్కనే ఉన్న స్తంభపై వెలుగుతున్న కరెంట్ బల్బు వెలుతురు సహాయంతో కాలనీ వాసులు కాలినడకన మార్గంలో ఇండ్లలోకి చేరుకోవచ్చు కానీ ఇక్కడ అలాంటి అవకాశమే లేదు.దారి పోడవునా అలాగే ఇంటి దగ్గరలో ఉన్న కరెంట్ స్తంబాలలో ఏ ఒక్కటి కూడా బల్బులు వెలుగక పోవడంతో కాలనీలోకి రావాలంటే టు వీలర్ వాహాన సహాయంతో దానితో వచ్చే వెలుతురుతో తమ గమ్యా స్థానాలకు చేరుకోవచ్చు అలాగే నాలుగు గిల్లల వాహానాలతో ఇండ్లలోకి వెళ్తారు.అదికాకుండా దినసరి కూలీలకు వెళ్ళే మహిళలు సాయంత్రం సమయంలో బయటకు వెళ్ళివచ్చేవారు అలాగే పొద్దంతా వ్యవసాయ పనులు ముగించుకోని ఎడ్ల బండ్లతో వచ్చే రైతులు ఎలా వెళ్ళాలని కాలనీ వాసులు సంబంధిత అధికారులను ప్రశ్నిస్తున్నారు.గత 15 రోజులుగా ఇదే తంతు విద్యుత్ అధికారులకు చెబితే ఇదిగో రేపు అదిగో మాపు అంటూ కాలం వెళ్ళాదీస్తున్నారే తప్పా ప్రజల అవసరాలను పట్టించుకోవడం అస్సలే వానాకాలం రాత్రి వేళల్లో విషపురుగులు సంచరించే కాలంలో కూడా సంబంధిత అధికారులు పట్టణ ప్రజలపై నిర్లక్ష్యం చూస్తుంటే మమ్ములను అడిగే నాధుడే లేదన్నట్టు వీరి పాలన వ్యవహారం ఉన్నది.ఇప్పటికయిన సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి మర్రిగడ్డలోని వీధీ దీపాల సమస్యను వెంటనే పరిష్కరించాలని పట్టణ కాలనీ వాసులు కోరుతున్నారు.



## తిరోగమన దిశలో గోదావరి పట్టణ అభివృద్ధి




గోదావరి (శుభోదయంన్యూస్): స్థానిక గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గోలివాడ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ " రామగుండం శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలల కాలం అవుతుందని, ఎమ్మెల్యే గా గెలవక ముందు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ 5ఇంక్లైన్ ఓపెన్ కాస్ట్ మొదలవక ముందు ఓపెన్ కాస్ట్ లు ఏర్పాటుకు వ్యతిరేకంగా ధర్నాలు, రాస్తారోఖోలు, నిరాహార దీక్షలు చేసారని, కానీ ఆ నాయకులే ఇప్పుడు రాష్ట్రంలో, నియోజకవర్గంలో, కార్పోరేషన్ లో అధికారంలో ఉన్నారని, గోదావరిఖని చుట్టుప్రక్కల ఉన్న పట్టణాలు మంథని, పెద్దపల్లి, మంచిర్యాల అభివృద్ధి లో ముందుకు పోతుంటే, గోదావరిఖని మాత్రం అభివృద్ధిలో తిరోగమనం దిశలో పోతున్నదని అన్నారు. గోదావరిఖని పట్టణానికి 5ఇంక్లైన్ ఓపెన్ కాస్ట్ గుదిబండలా తయారు అయ్యిందని, ఒకప్పుడు 50 మీటర్ల ఎత్తులో ఉన్న ఓపెన్ కాస్ట్ 60 మీటర్లు, 90 మీటర్లు, 120 మీటర్ల ఎత్తు వరకు పెంచడం జరిగిందని, ఇప్పుడు 150 ఎత్తు పెంచడానికి సింగరేణి యాజమాన్యం ప్రయత్నాలు చేస్తున్నారని, 150 మీటర్ల ఎత్తు వలన గోదావరిఖని పట్టణానికి అడ్డు గోడ కట్టినట్టు అవుతుందని, దీని వలన గోదావరిఖని పట్టణ ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని, ఓపెన్ కాస్ట్ వలన గాలిలో దుమ్ము దూళి చేరి ప్రజలు శ్వాసకోస సంబంధ వ్యాధులు, గుండె జబ్బులు, చర్మ వ్యాధులు వస్తున్నాయని, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పేదల బతుకుల మీద, కష్ట జీవుల కడుపుల మీద బుల్డోజర్లు తోలుతున్నాడని, కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యతిరేకించిన సింగరేణి 5ఇంక్లైన్ ఓపెన్ కాస్ట్ గోదావరిఖని పట్టణాన్ని మింగేస్తున్న నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరిస్తున్నారని, సింగరేణి యాజమాన్యం ఓపెన్ కాస్ట్ లో వచ్చే మట్టిని మూసివేయబడ్డ ఓపెన్ కాస్ట్ లలో నింపాలని, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఈ దిశగా ఆలోచన చేయాలని, 5ఇంక్లైన్ ఓపెన్ కాస్ట్ మీద పోరాటం చేయాలని, ఓపెన్ కాస్ట్ ఎత్తు పెంచకుండా చర్యలు తీసుకొని, ఓపెన్ కాస్ట్ ఎత్తును 60మీటర్ల ఎత్తు వరకు తగ్గించాలని, అంపశయ్య మీద ఉన్న గోదావరిఖని పట్టణానికి అభివృద్ధి ఊపిరిలూదాలని" అన్నారు. ఈ పత్రిక విలేకరుల సమావేశంలో ఎన్సీపీ పార్టీ జిల్లా నాయకులు చెన్నూరి నాగరాజు, యువ నాయకులు మొలుగూరి మహేష్, ముజాహిద్, కుమ్మరి నాగార్జున, అక్కపెల్లి చంద్రశేఖర్ ఆజాద్, మహిళా నాయకురాల్లు మడిపెల్లి దేవమ్మ, ఇరుకుల్ల లక్ష్మీ, మామిడిపల్లి రాజేశ్వరి, నూనె కనకలక్ష్మీ, బద్రి లక్ష్మీ, దండవేని రమాదేవి, గుంటి విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## మంద మరణం మోకుదెబ్బకు తీరని లోటు

## భారీ జనసంద్రోహం మధ్య అంతిమ యాత్ర



నిర్మల్ జిల్లా ప్రతినిది, (శుభోదయం న్యూస్): ఈరోజు ఉదయం 3:20 నిమిషాలకు మోకుదెబ్బ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మంద రామారావు గౌడ్ అకాల మరణం చెందడం జరిగింది వీరి అంతిమ యాత్ర ఖమ్మం జిల్లా చింతకాని మండలంలోని నాగులవంచ గ్రామంలో జన సంద్రోహం మధ్య అంతిమ యాత్ర సాగింది దీనికి ముందు మోకుదెబ్బ జండాను, పూలమాలలను రామారావు గౌడ్ పార్థివదేహం పై ఉంచి ఘన నివాళు లు అర్పించారు. అనంతరం గ్రామంలోని అన్ని ప్రధాన విధుల గుండా శవ యాత్రను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మోకు దెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ జాతీయ సెక్రెటరీ జనరల్ రాగుల సిద్ధిరాములు గౌడ్ జాతీయ కోశాధికారి బాలేశం గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు శ్రీపతి లింగాగౌడ్, రాగుల కిరణ్ కుమార్ గౌడ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ రాష్ట్ర నాయకులు అమరగాని వెంకన్న గౌడ్ బైరి అనిల్ గౌడ్ మార్క లింగయ్య గౌడ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కొండగోని రవీందర్ గౌడ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్ ఖమ్మం జిల్లా ప్రధాన మరుకంటి వెంకట్ గౌడ్, బహుజన కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి పొడకంటి రాంబాబు గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మడుపల్లి భాస్కర్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి నేహురుగౌడ్ గోప జిల్లా అధ్యక్షులు గుడిగే శ్రీనివాస్ గౌడ్, గోప జిల్లా గౌరవ అధ్యక్షులు బోలగాని శ్రీనివాస్ గౌడ్, బీజేపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు టేకుమట్ల వీరు గౌడ్, బౌజనిస్ట్ నాయకులు పెళ్లూరి విజయ్ కుమార్, దక్కలి సంఘం రాష్ట్ర నాయకులు కర్నె రామారావు, మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు మట్టి ప్రసాద్ లతో పాటు జిల్లా లోని వివిధ గ్రామాల ప్రజలు గౌడ కులస్తులు రామారావు గౌడ్ అభిమానులు స్నేహితులు నాగుల వంచ గ్రామ ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. చిన్న వయసులోనే రాజకీయ పరిణితి చెంది పాపన్న గౌడ్ ఆశయ సాధన కోసం నిరంతరం శ్రమిస్తూ, రాజ్యాధికామే ధ్యేయంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఎన్నో సభలు సమావేశాలు నిర్వహిస్తూ గౌడ కులస్తులను, దళిత బహుజన పిడిత ప్రజలను చైతన్య పరిస్తూ బహుజన రాజ్యం కోసం కృషిచేసి గౌడ కులస్తుల గీత కార్మికుల ఎన్నో సమస్యలను పరిష్కరిచిన పోరాట యోధుడు మంద రామారావు గౌడ్ అకాల మరణం చెందడం మోకుదెబ్బ సంఘానికి, ఖమ్మం జిల్లా ప్రజలకు తీరని లోటని అన్నారు. మంద రామారావు గౌడ్ ఆశయాలు ముందుకు తీసుక వెళ్ళడానికి గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ నిరంతరం కృషిచేస్తుంది అన్నారు రామారావు గౌడ్ మృతి పట్ల జాతీయ రాష్ట్ర కమిటీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ వారి ఆత్మకు శాంతి ని చేకూర్చాలని కోరుతూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.

## మంద మరణం మోకుదెబ్బకు

## తీరని లోటు భారీ జనసంద్రోహం మధ్య అంతిమ యాత్ర



నిర్మల్ జిల్లా ప్రతినిది ( శుభోదయం న్యూస్) ఆగస్ట్ 28:- ఈరోజు ఉదయం 3:20 నిమిషాలకు మోకుదెబ్బ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మంద రామారావు గౌడ్ అకాల మరణం చెందడం జరిగింది వీరి అంతిమ యాత్ర ఖమ్మం జిల్లా చింతకాని మండలంలోని నాగులవంచ గ్రామంలో జన సంద్రోహం మధ్య అంతిమ యాత్ర సాగింది దీనికి ముందు మోకుదెబ్బ జండాను, పూలమాలలను రామారావు గౌడ్ పార్థివదేహం పై ఉంచి ఘన నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలోని అన్ని ప్రధాన విధుల గుండా శవ యాత్రను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మోకు దెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ జాతీయ సెక్రెటరీ జనరల్ రాగుల సిద్ధిరాములు గౌడ్ జాతీయ కోశాధికారి బాలేశం గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు శ్రీపతి లింగాగౌడ్, రాగుల కిరణ్ కుమార్ గౌడ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ రాష్ట్ర నాయకులు అమరగాని వెంకన్న గౌడ్ బైరి అనిల్ గౌడ్ మార్క లింగయ్య గౌడ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కొండగోని రవీందర్ గౌడ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్ ఖమ్మం జిల్లా ప్రధాన మరుకంటి వెంకట్ గౌడ్, బహుజన కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి పొడకంటి రాంబాబు గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మడుపల్లి భాస్కర్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి నేహురుగౌడ్ గోప జిల్లా అధ్యక్షులు గుడిగే శ్రీనివాస్ గౌడ్, గోప జిల్లా గౌరవ అధ్యక్షులు బోలగాని శ్రీనివాస్ గౌడ్, బీజేపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు టేకుమట్ల వీరు గౌడ్, బౌజనిస్ట్ నాయకులు పెళ్లూరి విజయ్ కుమార్, దక్కలి సంఘం రాష్ట్ర నాయకులు కర్నె రామారావు, మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు మట్టి ప్రసాద్ లతో పాటు జిల్లా లోని వివిధ గ్రామాల ప్రజలు గౌడ కులస్తులు రామారావు గౌడ్ అభిమానులు స్నేహితులు నాగుల వంచ గ్రామ ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. చిన్న వయసులోనే రాజకీయ పరిణితి చెంది పాపన్న గౌడ్ ఆశయ సాధన కోసం నిరంతరం శ్రమిస్తూ, రాజ్యాధికామే ధ్యేయంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఎన్నో సభలు సమావేశాలు నిర్వహిస్తూ గౌడ కులస్తులను, దళిత బహుజన పిడిత ప్రజలను చైతన్య పరిస్తూ బహుజన రాజ్యం కోసం కృషిచేసి గౌడ కులస్తుల గీత కార్మికుల ఎన్నో సమస్యలను పరిష్కరిచిన పోరాట యోధుడు మంద రామారావు గౌడ్ అకాల మరణం చెందడం మోకుదెబ్బ సంఘానికి, ఖమ్మం జిల్లా ప్రజలకు తీరని లోటని అన్నారు. . మంద రామారావు గౌడ్ ఆశయాలు ముందుకు తీసుక వెళ్ళడానికి గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ నిరంతరం కృషిచేస్తుంది అన్నారు రామారావు గౌడ్ మృతి పట్ల జాతీయ రాష్ట్ర కమిటీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ వారి ఆత్మకు శాంతి ని చేకూర్చాలని కోరుతూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన

## బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి....



అడ్డగూడూర్ (శుభోదయం న్యూస్ ): అడ్డగూడూర్ మండలం పరిధిలోని చౌళ్ళరామారం గ్రామానికి చెందిన నూతన వదువరులు అయిన బాకి విజయ్ కుమార్ (చంటి) - సర్నితలను ఆశీర్వదించిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి,మాజీ యంపిపి దర్శనాల అంజయ్య,మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్,బిఆర్ఎస్ మండల యువ నాయకులు పరమేష్ గూడెపు, బిఆర్ఎస్వీ తుంగతుర్తి ప్రధాన కార్యదర్శి బాలెంల అరవింద్,మెట్టు భాస్కర్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ తీగల నర్సిరెడ్డి,బిఆర్ఎస్ మండల యువ నాయకులు చిప్పలపల్లి నరేందర్,తోట భాస్కర్ రెడ్డి,బాలెంల సోమయ్య,బుర్రు సునీల్,కూతాటి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సూరిశెట్టి వారి పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న

## కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్



కనిగిరి ఆర్ సి ఇన్చార్జ్, (శుభోదయం న్యూస్):హనుమంతునిపాడు మండలం నందనవనం ఎంపీటీసీ నారాయణ స్వామి కుమార్తె పుష్పాలంకరణవేడుకలో పాల్గొని ఆశీర్వదించిన దద్దాల నారాయణ యాదవ్.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాస రెడ్డి, కనిగిరి జడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి, సర్పంచ్ లు కత్తి రాజారావు, స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, నాగేంద్ర వైసీపీ నాయకులు ఆదినారాయణ రెడ్డి,ఖాసీంసా,కటికల వెంకటరత్నం, గోబ్బిళ్ల శ్రీను,దాదిరెడ్డి మాలకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## మహిళలు అన్ని రంగాల్లో

## తమ ప్రతిభను చాటుతున్నారన:ఎమ్మెల్యే నసీర్



స్టేట్ బ్యూరో (శుభోదయం న్యూస్): మహిళలు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటి ఒక శక్తి లా ఎదగాలని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. బుధవారం గుంటూరు ఉమెన్స్ కళాశాలలో సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ అండ్ ఎకనామిక్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా స్వయ రక్షణ, అవగాహన సదస్సులో గుంటూరు తూర్పు శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరూ వారు చేసే పనిపై అవగాహన పెంచుకోవాలి. నేడు మనదేశంలో ప్రభుత్వ అధినేతలు, కార్పొరేట్ రంగాల్లో, వాణిజ్య రంగాల్లో, క్రీడా రంగాల్లో ఇలా అనేక రంగాల్లో మహిళలు ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. అలాగే విద్యార్థులు సోషల్ మీడియా ద్వారా ప్రలోభాలకు లోను కాకుండా మంచి మార్గంలో నడవాలని ఇంటర్నెట్ ద్వారా విజ్ఞానం పెంచుకొని ఉన్నత చదువులు అధిరోహించి మంచి నడవడిక నేర్చుకోవాలన్నారు. అలాగే మన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు పెద్దపీట వేసే విధంగా మేక్ ఇన్ ఇండియా పేరుతో మహిళలకు స్వయం కల్పించే విధంగా సబ్సిడీ రుణాలతో మహిళల ఎదుగుదలకు తోడ్పడుతున్నారన్నారు. మహిళా రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం మహిళా రక్షణ కోసం టోల్ ఫ్రీ నెంబర్ 112,1098 లతో మహిళలకు ఏ ఆపద వచ్చినా నిమిషాల్లో తమ వద్దకు చేరుకునే విధంగా మన రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ వ్యవస్థ ఏర్పాటు చేసిందని, పోలీసు వ్యవస్థ చురుగ్గా పనిచేస్తూ ఆడబిడ్డ సంరక్షణ దేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే నర్సిర్ అన్నారు. ఈ కార్యక్రమంలో దిశా డి.ఎస్.పి డివి సుబ్బారావు, ఉమెన్స్ కళాశాల ప్రిన్సిపల్, డాక్టర్ వి ఆర్ జోష్నకుమారి, డాక్టర్ కే శ్రీవిద్య,షేక్ జిలాని, డాక్టర్ పి విజయలక్ష్మి, ఖమర్ బేగం,మాజీ కార్పొరేటర్ గోళ్ళ ప్రభాకర్ తదితర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన షేక్ నాయబ్ రసూల్ జన్మదిన వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన పలువురు టిడిపి నాయకులు.



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, ముస్లిం మైనారిటీ నాయకులు, డాక్టర్ షేక్ నాయక్ రసూల్ జన్మదిన వేడుకలు స్థానిక పద్మావతి అతిథి గృహం నందు పలువురు టిడిపి నాయకులు, అభిమానుల ఆనందోత్సవాల మధ్య ఘనంగా



నిర్వహించారు. మీ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ 2007వ సంవత్సరం లో స్వయంకృషి సేవా సంస్థ ను స్థాపించి 17 సంవత్సరాలుగా నిర్విరామంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజా ప్రతినిధిగా పామూరు గ్రామపంచాయతీ పరిధిలో మౌలిక వసతులు కల్పించడంలో ఎనలేని కృషి



చేస్తున్నాడని వారన్నారు. కరోనా లాంటి ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా చేసిన కృషి, ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివి మనోహర్, సయ్యద్ అమీర్ బాబు, కోటిరెడ్డి, ఉప్పలపాటి హరిబాబు, పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ,తడికమల్ల సుబ్బారావు, మెంటా నరసింహారావు, పాలపర్తి రమణయ్య, కోడిగుంపల నాయిబ్ రసూల్, షేక్ హాజీ గౌస్,మాచర్ల రెహమాన్, పత్తు మస్తాన్, ఆర్ఆర్ రఫీ, వెంకటరెడ్డి, ఇల్లూరి ప్రసాద్ రెడ్డి, సుభాని, యం మల్లికార్జున, షేక్ చిన్న హాజరత్ , అస్లీమ్,సరాబు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి పథంలో పయనిస్తున్న గుంటూరు తూర్పు : ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (శుభోదయం న్యూస్):తూర్పు నియోజకవర్గం లో సంక్షేమం అభివృద్ధి ఒక దాటిపై నడుస్తుందని ఎమ్మెల్యే నసీర్ అన్నారు.55 డివిజన్ డొంక రోడ్ లో 20లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్లు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని కొబ్బరికాయ కొట్టిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పులో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని.



వైసీపీ ప్రభుత్వంలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని గడిలో పెట్టే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుందని గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యంతో గుంటూరు నగరం అభివృద్ధి నోచుకోలేదని అధికారం దేహంతో వైసీపీ నేతలు దోపిడీ లక్ష్యంగా పనిచేశారని గత ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా పనిచేసిన ముస్తఫా కుటుంబం నియోజకవర్గాన్ని దోచుకున్నారని ఇప్పుడు మా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అభివృద్ధి సంక్షేమం ఒకదాటిపై నడుస్తుందని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. రానున్న రోజుల్లో నగరంలో మరిన్ని అభివృద్ధి పనులకు పునాదులు వేయబోతున్నామని రాబోయే ఐదు సంవత్సరాల్లో గుంటూరు తూర్పు మరింత అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే గుంటూరు తూర్పును మొదటి స్థానంలో ఉంచుతామని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముప్పవరపు భారతి, మాజీ కార్పొరేటర్ గోళ్ళ ప్రభాకర్,సౌపాటి రత్నం, నవీన్, దినేష్, రామయ్య, బలరాం తదితర అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులు రమణ పరామర్శించిన దద్దాల



కనిగిరి ఆర్సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): అనారోగ్యం కారణంగా ఇటీవల వెన్నుముక చికిత్స చేపించుకున్న పిసీపల్లి మండలం తలకొండపాడు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు నీలకుర్తి రమణయ్య గారిని కనిగిరి వైసిపి ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ యాదవ్ పరామర్శించి తన ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కటికల వెంకటరత్నం, స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, గోబ్బిళ్ల శ్రీను, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల విద్యార్థులకు ఇస్కాన్ తరపున రీడింగ్ చైర్స్, ప్యాడ్స్, వోల్టాస్ కూలింగ్ సిస్టమ్ పంపిణీ



కనిగిరి ఆర్సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):కనిగిరి పట్టణంలోని స్థానిక సోషల్ ట్రైబల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ మరియు గురుకుల పాఠశాల విద్యార్థులకు ఇస్కాన్ ఇంటర్నేషనల్ మెంబర్ శ్రీ గుత్తి శ్రీధర్ మరియు కనిగిరి మానవత సంస్థ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం 6 గంటలకు కనిగిరి ఎమ్మెల్యే మరియు ముఖ్య



అతిథులు ముక్కు ఉగ్ర నరసింహ డ్డి చేతుల మీదుగా వాటర్ సిస్టమ్ ,ప్యాడ్స్ మరియు రీడింగ్ చైర్స్ పంపిణీ చేయడం జరిగినది . మరియు ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ హాస్టల్ మరియు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన వసతులు అన్ని త్వరిత గతిన పూర్తి చేస్తానని మరియు పాఠశాలలోని దివ్యాంగునికి గుంటూరులోని వారి హాస్పిటల్ సౌజన్యంతో శస్త్ర చికిత్స చేయిస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ శ్రీ అబ్దుల్ గఫార్ గారు మరియు సంస్థ అధ్యక్షులు శ్రీ తానిగుండాల శ్రీనివాస్ రెడ్డి గారు , కార్యదర్శి మాంటిస్సోరి పిచ్చిరెడ్డి గారు , ట్రెజరర్ వాగిచెర్ల వెంకటేశ్వర్లు గారు , డైరెక్టర్లు పచ్చవ శేఖర్ గారు మారెళ్ళ ఉమాకాంత్ గారు తిమ్మరాజు వంశీకృష్ణ గారు బొగ్గరపు శ్రీనివాస్ గారు తిరుపతి రెడ్డి గారు కరీమున్నిసా గారు మరియు పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు మరియు స్థానిక నేతలు పాల్గొనడం జరిగినది.

## సీఐఎస్ఎఫ్, బీఎస్ఎఫ్‌లకు కొత్త బాస్‌ల నియామకం.. ఉత్తర్వులు జారీ చేసిన కేంద్రం

సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ డైరెక్టర్ జనరల్‌గా రజ్వీందర్ సింగ్ భట్టిని కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఆయన 1990 బ్యాచ్ ఐపీఎస్ అధికారి.భట్టి వచ్చే ఏడాది సెప్టెంబర్ 30 వరకు డైరెక్టర్ జనరల్‌గా కొనసాగనున్నారు. అదే సమయంలో సరిహద్దు భద్రతా దళం డైరెక్టర్ జనరల్‌గా దలీప్ సింగ్ చౌదరి నియామకమయ్యారు. ఆయన 1990 ఐపీఎస్ అధికారి. ప్రస్తుతం ఎస్ఎస్‌బీ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. ఆయన నవంబర్ 30, 2025 వరకు పదవిలో ఉంటారు. అలాగే, ప్రముఖ పెట్రోలియం సంస్థలైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ లకు తాత్కాలిక చైర్మన్లను బుధవారం నియమించింది.పూర్తిస్థాయి అధిపతులను నియమించే వరకు ఇద్దరూ తాత్కాలిక చైర్మన్లుగా కొనసాగనున్నారు. ఐఓసీ డైరెక్టర్ (మార్కెటింగ్) సతీశ్ కుమార్ వడుగురిని తాత్కాలిక చైర్మన్‌గా నియమించినట్లు పెట్రోలియం మంత్రిత్వశాఖ తెలిపింది. ఆయన సెప్టెంబర్ ఒకటి నుంచి మూడునెలల పాటు చైర్మన్‌గా కొనసాగనున్నారు. పదవీకాలాన్ని పర్తి చేసుకున్న శ్రీకాంత్ మాధవ్ వైద్య స్థానంలో ఆయనను పెట్రోలియంశాఖ నియమించింది. ఇక హెచ్‌పీసీఎల్ డైరెక్టర్ (ఫైనాన్స్) రజనీష్ నారంగ్‌ను మూడునెలల కాలానికి చైర్మన్ అండ్ ఎండీగా నియమించింది. ఆయన పదవీకాలం సెప్టెంబర్ ఒకటి నుంచి మొదలవుతుంది. ప్రస్తుతం ఉన్న సీఎండీ కుమార్ జోషి ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్నారు.

## బాలకృష్ణ సినీ స్వర్ణోత్సవం అల్లు అర్జున్‌కు ఆహ్వానం



నందమూరి బాలకృష్ణ నట ప్రస్థానానికి 50 ఏళ్లు. స్వర్ణోత్సవాన్ని భారీ స్థాయిలో నిర్వహించాలని టాలీవుడ్ నిర్ణయించుకుంది.సెప్టెంబరు 1న హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఈ వేడుకకు అల్లు అర్జున్ కు ఆహ్వానం అందింది. టీఎఫ్‌పీసీ, టీఎఫ్‌సీసీ, మా అసోసియేషన్ సభ్యులు తదితరులు నటుడిని బుధవారం కలిసి, ఆహ్వాన పత్రికను అందజేశారు. తమిళ నటులు విజయ్ సేతుపతి, శివ కార్తికేయన్, కన్నడ నటుడు శివ రాజ్‌కుమార్‌లకూ తాజాగా ఆహ్వానం అందింది. కొన్ని రోజుల క్రితమే చిరంజీవి తదితరులను వేడుకకు ఆహ్వానించారు సినీ ప్రముఖులు.

## భారత్‌లో రోడ్డు ప్రమాదాల్లోనే ఎక్కువ మరణాలు : నితిన్ గడ్కరీ



యుద్ధం, తిరుగుబాటు, నక్సలిజం కంటే భారత్‌లో రోడ్డు ప్రమాదాల్లోనే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని కేంద్ర రవాణా, రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు.ఫిక్కరీ రోడ్ సేఫ్టీ అవార్డ్స్ కాన్‌క్లేవ్ 2024 ఆరో ఎడిషన్‌ను ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రోడ్ ప్రాజెక్టుల పేలవమైన వివరణాత్మక ప్రాజెక్ట్‌ల నివేదికల కారణంగా బ్లాక్‌స్పాట్స్ సంఖ్య పెరుగుతోందన్నారు. యుద్ధం, తిరుగుబాటు, నక్సలిజం వంటివాటి కంటే రోడ్డు ప్రమాదాల్లోనే జనం మరణిస్తున్నారన్నారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం 5 లక్షల ప్రమాదాలు జరుగుతున్నాయని.. 1.5లక్షల మంది మరణిస్తున్నారన్నారు. మూడులక్షల మంది గాయపడ్డారన్నారు. దేశ జీడీపీలో మూడుశాతం నష్టమన్నారు. ప్రమాదాల్లో డ్రైవర్లను బలిపశువులను చేస్తున్నారన్నారు. ప్రమాదాలకు రోడ్ ఇంజినీరింగ్ కారహన్నారు. అన్ని రహదారులపై సేఫ్టీ ఆడిట్ నిర్వహించాల్సిన అవసరాన్ని గడ్కరీ నొక్కి చెప్పారు.అంబులెన్స్‌లు, వాటి డ్రైవర్ల కోసం రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ఓ కోడ్‌ని సిద్ధం చేస్తుందని చెప్పారు. తద్వారా ప్రమాద బాధితులను త్వరితగతిన రక్షించేందుకు కట్టర్లు తదితర ఆధునిక యంత్రాలను ఉపయోగించేలా శిక్షణ ఇవ్వవచ్చన్నారు. అంబులెన్స్‌లలో ఈ పరికరాలు ఉండవని.. దీంతో ప్రమాదాల్లో చిక్కుకున్న బాధితులను రక్షించడంలో మూడుగంటల వరకు జాప్యం జరుగుతోందన్నారు. అవసరమైన పరికరాలను గుర్తించేందుకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లను సంప్రదించామని, వాటి వినియోగంపై పారామెడిక్స్‌కు శిక్షణ ఇస్తామని గడ్కరీ చెప్పారు. 2025 నుంచి అంతర్జాతీయ భద్రతా ప్రమాణాలతో కూడిన బస్సులను మాత్రమే అనుమతిస్తామని చెప్పారు. ఈ నిర్ణయం బస్సుల తయారీలో ప్రబలంగా ఉన్న పద్ధతులను పరిష్కరిస్తుందన్నారు. ఈ మార్పు ప్రజా రవాణా భద్రతా ప్రమాణాలను గణనీయంగా మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంటుందన్నారు. ఇంజినీరింగ్ కాలేజీలు, ఐఐటీలు రోడ్ సేఫ్టీ ఆడిట్‌లను నిర్వహించేందుకు పరిశ్రమలు స్పాన్సర్ చేయాలని మంత్రి ప్రతిపాదించారు.

# రాష్ట్రానికి ప్రయోజనం కలిగించేలా ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్ ఉండాలి - రేవంత్




హైదరాబాద్: రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగం అలైన్‌మెంట్ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించే విధంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.నూతనంగా ఏర్పడనున్న ఫోర్త్ సిటీలో నెలకొల్పనున్న పరిశ్రమలు, వాటిలో పని చేసే అధికారులు, సిబ్బందికి వారి కుటుంబాలకు విద్యా, వైద్య, ఇతర వసతులు అందుబాటులో ఉండేలా అలైన్‌మెంట్ ఉండాలని సూచించారు.జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం, రేడియల్ రోడ్ల నిర్మాణం, డ్రైపోర్ట్‌ను సీ పోర్ట్‌కు అనుసంధానించే గ్రీన్ ఫీల్డ్ రహదారిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సాయంత్రం సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. గత వారం జరిగిన సమీక్షలో ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం అలైన్‌మెంట్‌లో ముఖ్యమంత్రి పలు మార్పులు సూచించారు. దానికి అనుగుణంగా అధికారులు అలైన్‌మెంట్‌లో కొన్ని మార్పులు చేశారు. అందులో కొన్ని తేడాలు ఉండడంతో మరిన్ని మార్పులను ముఖ్యమంత్రి సూచించారు. ఆ మార్పులకు అనుగుణంగా అలైన్‌మెంట్ మార్చాలని అది ఫైనల్ అయిపోతే తర్వాత కార్యాచరణ వెంటనే చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

### సానుభూతితో వ్యవహరించండి..

ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకు నిర్మించనున్న రేడియల్ రోడ్ల ప్రగతిపైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. ప్రతిపాదిత రేడియల్ రోడ్ల ప్రాంతంలో ముందుగానే భూ సమీకరణ, భూ సేకరణ చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఏ రహదారులు, ఇతర అభివృద్ధి పనులకు భూ సేకరణ చేసేటప్పుడు మానవీయ కోణంతో ఆలోచించాలని, భూ నిర్వాసితులతో సానుభూతితో వ్యవహరించాలని ముఖ్యమంత్రి సూచించారు. సాధ్యమైనంత ఎక్కువ పరిహారం ఇవ్వడంతో పాటు ప్రభుత్వ పరంగా అదనంగా ఏవిధమైన సహాయం చేయగలమో చూసి అలా చేయాలన్నారు.డ్రైపోర్ట్ నిర్మాణం విషయంలో మచిలీపట్నం, కాకినాడ రేవులను పరిగణనలోకి తీసుకోవాలని, దూరంతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏ మార్గానికి సుముఖంగా ఉంది, తెలంగాణ ప్రయోజనాలకు ఏరకంగా మేలు జరుగుతుందనే విషయం ప్రాధాన్యతలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇవన్నీ అధ్యయనం చేశాకే గ్రీన్ ఫీల్డ్ హైవేకు రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ అంశం సమావేశంలో చర్చకు వచ్చింది.రైలు, జల మార్గంతో కూడిన ఇన్‌ల్యాండ్ వాటర్ వే లకు కేంద్రం ప్రాధాన్యం ఇస్తోందని అధికారులు తెలపగా.. ఇప్పటి వరకు దేశంలో ఎక్కడైనా అలాంటిది ఉందా సక్సెస్ రేట్ ఎలా ఉంది.. ప్రతిపాదనలేనా%ొ% వాస్తవ రూపం దాల్చే అవకాశం ఉందా అనే దానిపై అధ్యయనం చేసి సాధ్యమైనంత త్వరగా తనకు నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.ఓఆర్ఆర్ -ఆర్ఆర్ఆర్ మధ్య రావిర్యాల నుంచి అమన్‌గల్ వరకు నిర్మించనున్న రహదారిలో మూడు చోట్ల ఉన్న అటవీ ప్రాంతాలను నైట్ సఫారీలుగా మార్చే అంశంపై కార్యాచరణ రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. అంతర్జాతీయ విమానాశ్రయం, నగరం, అటవీ ప్రాంతం సమీపంలోనే ఉండడం అరుదని, ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.బెంగళూర్‌లో జిందాల్ నేచర్ కేర్ పెట్టారని, మనకు ఉన్న అటవీ ప్రాంతం, అనుకూలతలు తెలియజేస్తే అటువంటివి ఎన్నో వస్తాయని ముఖ్యమంత్రి అన్నారు. ఫోర్త్ సిటీలోని పరిశ్రమలకు అటవీ ప్రాంతాలను అనుసంధానిస్తే అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందంటూ అమెరికాలో యాపిల్ పరిశ్రమ అక్కడ యాపిల్ తోటలోనే ఉన్న అంశాన్ని ముఖ్యమంత్రి ప్రస్తావించారు.ఈ సందర్భంగా రాచకొండ పరిధిలోని లోయలు ప్రకృతి సౌందర్యం సినీ పరిశ్రమను ఆకర్షించడానికి ఉన్న అవకాశాలను వివరించారు.ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్లు, ఫోర్త్ సిటీలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూ సమీకరణ, భూ సేకరణ విషయంలో అన్ని శాఖల అధికారులు కలిసి పని చేయాలని, ఫలితాలే లక్ష్యంగా పని తీరు ఉండాలని ముఖ్యమంత్రి అన్నారు.ప్రతి సమీక్షకు ప్రగతి కనపడాలని అలా లేకుంటే కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడనని హెచ్చరించారు.ఈ సమీక్షలో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) శ్రీనివాసరాజు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆర్ అండ్ బీ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రటరీ దాసరి హరిచందన, పీసీసీఎఫ్ డొబ్రియల్, టీజీఐసీసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ముఖ్యమంత్రి కార్యదర్శి షానవాజ్ ఖాసీం తదితరులు పాల్గొన్నారు

## 'ప్రధానమంత్రి జన్ ధన్ యోజన'కు పదేళ్లు..

# 53 కోట్ల ఖాతాల్లో రూ. 2లక్షల కోట్లు



న్యూఢిల్లీ: ప్రధాన్ మంత్రి జన్ ధన్ యోజన నేటితో పదేళ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా దేశప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. అలాగే ఈ పథకం కింద ఇప్పటివరకు తెరిచిన ఖాతాల సంఖ్యను సోషల్ మీడియాలో దేశప్రజలకు తెలియజేశారు. గత దశాబ్ద కాలంలో 53 కోట్లకు పైగా జన్ ధన్ ఖాతాలు ప్రారంభించామని, వాటిలో 2 లక్షల 31 వేల కోట్ల రూపాయలు జమ అయ్యాయని ప్రధాని చెప్పారు. ఈ రోజు మనం ఒక ప్రత్యేక సందర్భాన్ని జరుపుకుంటున్నాము - #10YearsOfJanDhan అని ప్రధాని మోదీ సోషల్ మీడియాలో రాశారు. ఈ పథకం విజయవంతం కావడానికి కృషి చేసిన లబ్ధిదారులందరికీ అభినందనలు తెలిపారు. జన్ ధన్ యోజన ప్రజలను ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఈ పథకం జాతికి అంకితం చేశారు. దీని ద్వారా కోట్లాది ప్రజలకు, ముఖ్యంగా మహిళలు, యువత, సమాజంలోని అట్టడుగు వర్గాలకు గౌరవం కలిగింది.

### ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక చేరిక

2014 ఆగస్టు 28న ప్రధాని నరేంద్ర మోదీ ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకంలో చేరేందుకు గత పదేళ్లలో దేశవ్యాప్తంగా విపరీతమైన ఉత్సాహం కనిపించిందని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలియజేసింది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక చేరిక కార్యక్రమంగా మారింది. ఇది కనీస బ్యాలెన్స్ అవసరం లేని ఖాతా.

### పురుషుల కంటే మహిళలే ఎక్కువ

53 కోట్లకు పైగా ఖాతాల్లో 55.6 శాతం మహిళల ఖాతాలేనని ప్రభుత్వం వెల్లడించింది. అంటే ఈ ఖాతాలో చేరిన వారి సంఖ్య పురుషుల కంటే మహిళలే ఎక్కువ. పట్టణ ప్రాంతాలతో పోలిస్తే గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఖాతాదారుల సంఖ్య ఎక్కువగా ఉంది. 53 కోట్ల మందిలో 35 కోట్ల మంది గ్రామాలు, పట్టణాలకు చెందిన వారు.

## ఏపీ కేబినెట్ లో కీలక అంశాలకు ఆమోదం..

# జగన్ ఫోటోల తొలగింపు




**అమరావతి,:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం సచివాలయంలో జరిగిన ఏపీ కేబినెట్ సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ సందర్భంగా కేబినెట్ తీసుకున్న నిర్ణయాలను సమావేశం అనంతరం మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. పాస్ పుస్తకాలపై మాజీ సీఎం జగన్ ఫోటో తొలగింపుతో పాటు సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే వివాదాల్లోని భూముల రిజిస్ట్రేషన్ నిలిపివేతకు ఆమోదం తెలిపింది. సీఎం పేషీ, సీఎంవో అధికారుల పేషిల్లో 71 పోస్టుల భర్తీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అలాగే మంత్రుల పేషీల భలోపేతం కోసం 96 పోస్టులకు ఆమోదం తెలిపింది. ఇక కొత్తగా ఏర్పాటు చేయబోయే రేషన్ దుకాణాల్లో ఈ పాస్ మిషన్ల కొనుగోలుకు 11.51 కోట్ల నిధుల విడుదలకు ఆమోదం తెలిపింది. అలాగే గత ముఖ్యమంత్రి జగన్ తీసుకువచ్చిన రివర్స్ టెండర్రింగ్ పాలసీకి స్వస్తి పలికింది. పాత పద్ధతిలోనే టెండరింగ్ కొనసాగేలా కేబినెట్ ఆమోదం తెలిపింది. అబ్కారీ శాఖ పునర్వ్యవస్థీకరణకు ఆమోదం తెలిపింది కేబినెట్. అలాగే పోలవరం ఎడమ కాలువ పనుల పునరుద్ధరణకు ఆమోదం తెలపడంతో పాటు.. ప్రస్తుతం పని చేస్తున్న గుత్తేదారు సంస్థనే కొనసాగించాలని నిర్ణయించింది. ఇక స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో రద్దుకు కేబినెట్ తీర్మానం తెలిపింది.

## మంత్రులతో సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు



**అమరావతి,:**బుధవారం ఏపీ మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా రాష్ట్రంలో కొందరు ఎమ్మెల్యేల పనితీరుపై మంత్రులతో కీలక వ్యాఖ్యలు చేశారు సీఎం చంద్రబాబు. ఇద్దరు ముగ్గురు ఎమ్మెల్యేల ప్రవర్తన సరిగా లేదని.. వీరి ప్రవర్తన కారణంగా ఇన్నాళ్లు నిర్మించుకున్న మంచి పేరు దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కారణంగా మంత్రులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. జిల్లాల్లో ఎమ్మెల్యేలు, నాయకులను మంత్రులు గైడ్ చేయాలని సూచించారు. ఇకపై ఇలాంటివి జరగకుండా చూసుకోవలసిన బాధ్యత మంత్రులు, ఎమ్మెల్యేలదేనని అన్నారు చంద్రబాబు. రాష్ట్రంలో ఇసుక వ్యవహారాలకు దూరంగా ఉండాలని ఇప్పటికే ప్రతి కేబినెట్ భేటీలోనూ సీఎం చంద్రబాబు పదేపదే చెబుతున్నప్పటికీ.. వారు మారకపోవడంతో ఆ ఎమ్మెల్యేల వ్యవహార శైలిపై చంద్రబాబు ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. ఈ భేటీలో వారి గురించి చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించినట్లు సమాచారం. అయితే ఆ ఎమ్మెల్యేలు ఎవరనేది మాత్రం వివరాలు వెల్లడి కాలేదు. అలాగే ప్రభుత్వంలో కీలకమైన సమాచారం బయటకు పోతుందని.. శ్వేత పత్రాల్లో సమాచారం, ఇతర కీలకమైన నిర్ణయాలు బయటకు పొక్కడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## 'జన్‌ధన్'కు పదేళ్లు.. ప్రధాని మోదీ ప్రత్యేక పోస్టు



దిల్లీ: దేశ ప్రజల సమ్మిళిత ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన' పథకానికి నేటితో పదేళ్లు పూర్తయింది. ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో సమ్మిళిత అభివృద్ధికి తోడ్పేందుకు రూపొందించిన ఎన్నో ఆర్థిక పథకాల్లో ఇదీ ఒకటి. ఈ సందర్భంగా ప్రధాని 'ఎక్స్' (ట్విటర్) వేదికగా హర్షం వ్యక్తం చేశారు. ఈ పథకం విజయవంతం చేసిన లబ్ధిదారులకు అభినందనలు తెలిపారు. "సమ్మిళిత ఆర్థికాభివృద్ధిని పెంపొందించడంతో పాటు కోట్లాది మందికి.. ముఖ్యంగా మహిళలు, యువత, అణగారిన వర్గాలకు గౌరవాన్ని అందించడంలో ఈ పథకం అత్యంత ముఖ్యమైంది. ఇది దేశ ప్రజల గౌరవం, సాధికారత, దేశ ఆర్థిక వ్యవస్థను వృద్ధి బాటలో నడిపేందుకు ఎంతో ఉపయోగపడింది" అని ప్రత్యేక పోస్టులో ప్రధాని పేర్కొన్నారు. దేశంలో ప్రతి కుటుంబానికి కనీసం ఒక్క బ్యాంకు ఖాతా అయినా ఉండేటట్లు చూడటం జన్‌ధన్ పథకం ప్రధాన లక్ష్యం. "మీలో చాలా మంది ముఖ్యంగా యువత.. ఈ పథకం ఎందుకు అంత ముఖ్యమైందని ఆలోచిస్తారు..? ప్రస్తుత పరిస్థితుల్లో అన్నింటే ముఖ్యంగా ప్రతి ఒక్కరికి బ్యాంకు ఖాతా ఉండడం ఎంతో ముఖ్యం. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వరకు దాదాపు ఎన్నో సామాన్య కుటుంబాలకు బ్యాంకింగ్ సేవలు అందుబాటులో లేవు. దీని వల్ల సామాన్యుల సొత్తు చోరీ గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉండేవి. ఆర్థిక భద్రత లేకపోవడంతో ప్రజల ఆశలు కలలుగా మిగిలేవి" అని అన్నారు. "జన్‌ధన్ యోజన ప్రారంభించినప్పుడు.. దాని చుట్టూ ఉండే సమస్యలు, సందేహాలు నాకు ఇంకా గుర్తున్నాయి. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలను బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకురావడం సాధ్యమవుతుందా..? అనే ప్రశ్నలు ఎదురయ్యాయి. కానీ, ఈ ప్రయత్నం మంచి మార్పుకు దారి తీస్తుందని నమ్మాను. 53 కోట్ల మందికి పైగా ప్రజలు బ్యాంకు ఖాతాలను కలిగి ఉన్నారు. ఇది ఊహించని పరిణామం. ప్రస్తుతం ఈ ఖాతాల్లో డిపాజిట్ల బ్యాలెన్సు రూ. 2. 3 లక్షల కోట్లు. వీటిలో 65 శాతానికి పైగా గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల వారు ఉండడం విశేషం. అంతేకాకుండా ఈ పథకం ద్వారా మహిళా సాధికారతను సాధించాం. దాదాపు 30 కోట్ల మందికి పైగా మహిళలను బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకురాగలిగాం" అని ప్రధాని పేర్కొన్నారు.

# ప్రజా పాలనలో ఆరోగ్య తెలంగాణ



తెలంగాణలో ప్రజా ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. ప్రతి పౌరుడికి వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. సర్కారు దవాఖానాలలో నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలను అందించేందుకు కావాల్సిన చర్యలను చేపట్టింది. హైదరాబాద్‌ను వైద్య రాజధానిగా తీర్చిదిద్దుతుతుంది. దేశంలోనే తెలంగాణ అనేది మెడికల్ హబ్‌గా మారింది. దేశానికి ఆదర్శంగా తెలంగాణ వైద్యారోగ్య శాఖ నిలిచింది. వైద్యారోగ్య రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతి, ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయ కంగా మారింది. రాష్ట్రానికి ముఖ్యమం త్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని చాటుకున్నారు.

### అంతర్జాతీయ గుర్తింపు తెచ్చేందుకు..

అలాగే హెల్త్ ఎడ్యుకేషన్, మెడికల్ టూరిజంకు అంతర్జాతీయ గుర్తింపు తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇదే కాకుండా నాణ్యమైన వైద్య, విద్యను అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. ఇప్పటి వరకు ప్రైవేటు వైద్య విద్య కళాశాలలు ఆరోగ్య విశ్వవిద్యాల యం పర్యవేక్షణలో ఉండేవి. కానీ ఇక నుంచి పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే పర్యవేక్షించనుంది. అలాగే ఇప్పటి వరకు ప్రైవేటు వైద్య, విద్య కళాశాలలు ఆరోగ్య విశ్వవిద్యాలయం పర్యవేక్షణలో ఉండేవి. కానీ ఇక నుంచి పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే పర్యవేక్షించనుంది. ఇప్పటికే ఇదే విషయాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రకటించారు. వైద్య విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేయకుండా, స్టైఫండ్ విద్యార్థులకు సక్రమంగా అందే విధంగా కూడా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

### భారీ కేటాయింపులు..

పేదలకు సైతం ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రులలో ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ అనే గొప్ప పథకాన్ని అమల్లోకి తెచ్చింది. కానీ గత పాలకులు పెరిగిన వైద్య ఖర్చులకు అనుగుణంగా దీని పరిమితిని పెంచలేదు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో ఒకటైన రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతూ సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన తొలి రోజుల్లోనే ఈ హామీని అమలు చేశారు. ప్రభుత్వ ఆస్పత్రులలో నర్సింగ్ సిబ్బందిని పెంచేందుకు 6,956 మంది స్టాఫ్ నర్సుల నియామకాలను చేపట్టారు. వైద్య రంగానికి బడ్జెట్‌లో పెద్దపీట వేశారు. ఏకంగా రూ.11,500 కోట్లు కేటాయించారు. దక్షిణ భారతదేశంలో ప్రజా వైద్యంపై చేస్తున్న ఖర్చులో ప్రభుత్వ వాటా ఎక్కువగా ఉన్న రాష్ట్రాలలో తెలంగాణ రెండో స్థానంలో ఉంది. వైద్యం కోసం చేసే ఖర్చులో ప్రజలపై తక్కువ భారం పడుతున్న రాష్ట్రాలలో దేశంలోనే తెలంగా ణ 3వ స్థానంలో ఉంది. ఇదే కాకుండా ప్రసూతి మరణాల రేటు తగ్గింపులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే 3వ స్థానంలో నిలిచింది.

### వైద్య కళాశాలల స్థాపనలో రికార్డు

ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణలో మూడు వైద్య కళాశాలలు మాత్రమే ఉండేవి. ఇప్పుడు రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని ఎయిమ్స్‌లో 100, ఈఎస్ఐలో 125 చొప్పున ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇవి కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా 28 ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 3,690 ఎంబీబీఎస్ సీట్లు ఉండగా, 28 ప్రైవేటు మెడికల్ కాలేజీలలో మరో 4,600 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో 1,320 పీజీ సీట్లు ఉండగా, సూపర్ స్పెషాలిటీ పీజీ మెడికల్ సీట్లు 179, ప్రైవేటు కాలేజీల్లో మరో 1,566 పీజీ సీట్లు ఉన్నాయి. రాష్ట్రంలో ప్రతి ఏటా 8,515 మెడికల్ గ్రాడ్యుడేట్స్, 6.880 మంది నర్సింగ్ గ్రాడ్యుయేట్స్‌తో పాటు 22,970 మంది పారా మెడికల్ కోర్సులను విజయవంతంగా పూర్తి చేస్తూ వైద్య సేవా రంగంలోకి వస్తున్నారు. ప్రతి మెడికల్ కళాశాలకు అనుబంధంగా 400 బెడ్ల ఆస్పత్రులు, స్పెషలిస్టు డాక్టర్లు అందు బాటులోకి వచ్చారు. ప్రజలకు కావాల్సిన వైద్య సేవలను మెరుగు పర్చేందుకు ప్రభుత్వం కావాల్సిన చర్యలను చేపట్టింది.

### సర్కారు దవాఖానాల్లో నాణ్యమైన సేవలు..

ఒకప్పుడు ప్రజావైద్యం అంటే ఎక్కడో దూరంగా ఉన్న సర్కార్ దవాఖానాకు పోవాల్సి వచ్చేది. ఇప్పుడు గ్రామాల్లో పల్లె దవాఖానాలు, పట్టణాల్లోని బస్తీలలో బస్తీ దవాఖానాలు అందుబాలోకి వచ్చాయి. అంటే రాష్ట్రంలో ఎక్కడ చూసినా నాణ్యమైన వైద్యాన్ని అందించే వైద్యులు ప్రజలకు అందుబాటులోకి వచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3500 పల్లె, 500 బస్తీ దవాఖానాలు ప్రజలకు కావాల్సిన నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్నాయి. ఇవే కాకుండా ప్రైమరీ హెల్త్ సెంటర్లు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా అప్‌గ్రేడ్ చేయడంతో అన్ని వేళలలో వైద్య సేవలు అందుతున్నాయి. ఇదే కాకుండా ప్రజలకు అవసరమైన వైద్య పరీక్షల కోసం ప్రభుత్వం డయాగ్నోస్టిక్స్ సెంటర్ల ద్వారా 57 రకాల పరీక్షలను ఉచితంగానే చేస్తోంది. డయాలసిస్ సెంటర్లను 102కు పెంచింది.

### ప్రమాదాలకు ప్రైవేట్ సేవలు..


రోడ్డు ప్రమాదాల్లో బాధితులకు అండగా నిలిచేందుకు కూడా ప్రభుత్వం మరో కొత్త పథకాన్ని తెచ్చే ఆలోచనలో ఉంది. రోడ్డు ప్రమాదం జరిగితే వైద్యం చేసేందుకు అందుబాటులో ఉన్న ప్రైవేటు ఆస్పత్రులు నిరాకరించడమే ఎక్కువగా జరుగుతుంది. ఎక్కడో దూరంగా ఉన్న ప్రభుత్వ ఆస్ప త్రులకు క్షతగాత్రులను తరలించడం లో జరిగే ఆలస్యంతో ఎంతో మంది ప్రాణాలను కోల్పోతున్నారు. సకాలంలో వైద్యం అంది స్తే ప్రాణాలు నిలిచే అవకాశాలు ఎక్కువ. అందుకే ఆ సమయాన్ని గోల్డెన్ అవర్స్ అని అంటాం. ఈ కీలక సమయంలో వైద్యం అందక ఎంతో మంది నిత్యం ప్రమాదాలలో మరణిస్తూనే ఉన్నారు. దీనిని నివారించే లక్ష్యంతో రూ.లక్ష వరకు ప్రైవేటు ఆస్పత్రులలోనే ఉచిత వైద్యం చేసే విధంగా ప్రభుత్వం సరికొత్త ఆలోచన చేస్తోంది. రాష్ట్రంలోని ప్రధాన రహదారు లపై ప్రతి 35కి.మీ.కు ఒక ట్రామా కేర్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నారు. ఈ పథకం అమలైతే ఎంతో మంది ప్రాణాలను కాపాడొచ్చు.

# మాయరోగం... మరోసారి!




అవును... మళ్ళీ మరో మాయరోగం బయటకొచ్చింది. డెమోక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో మంకీపాక్స్ (ఎంపాక్స్) తాజాగా విజృంభించింది. స్వీడన్ నుంచి పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ దాకా అనేక ప్రాంతాలకు విస్తరించింది. ఫలితంగా, ప్రపంచం మరోసారి ఉలిక్కిపడింది. దీన్ని ఆందోళన చెందా ల్సిన అంతర్జాతీయ ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిగా రెండేళ్ళలోనే రెండోసారి ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ప్రకటించాల్సొచ్చింది. భారత్ సైతం ఎయిర్‌పోర్ట్‌లు, ఆస్పత్రుల్ని అప్రమత్తం చేసి, కాంగో సహా మధ్య ఆఫ్రికా దేశాల నుంచి వస్తున్న ప్రయాణికుల ఆరోగ్యంపై కన్నేసింది. మాస్కుల ధారణ, చేతుల పరిశుభ్రత, గుంపుల్లో తిరగకపోవడం లాంటి ముందుజాగ్రత్తలే శ్రీరామ రక్ష అని మంకీపాక్స్ మరోసారి గుర్తుతెచ్చింది. తరచూ తలెత్తుతున్న ఈ వైరస్‌ల రీత్యా ఔషధ పరి శోధన, ఆరోగ్య వసతుల కల్పనపై మరింత పెట్టుబడి పెట్టాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పింది. ప్రపంచంపై ఎంపాక్స్ పంజా విసరడం ఇప్పటికిది మూడోసారి. అసలు 15 నెలల పైచిలుకు క్రితం ఇది ఇక ఆందోళన చెందాల్సినది కాదని డబ్ల్యూహెచ్ఓ తేల్చింది. తీరా ఇటీవల కొద్ది వారాలుగా వైరస్ పునర్ విజృంభణతో ఆగస్ట్ 14న మరోసారి అత్యవసర పరిస్థితిని ప్రకటించాల్సి వచ్చింది. దీనికి కారణం లేకపోలేదు. 2023 సెప్టెంబర్ నుంచి కేసులు పెరుగుతున్నాయి. పైగా గతంలో 2022-23లో ప్రపంచాన్ని చుట్టుముట్టినప్పటితో పోలిస్తే, ఈసారి జన్యుపరంగా విభిన్నమైన వైరస్ (క్లాడ్ 1బి వేరియంట్) దీనికి కారణమవుతోంది. ఈ సాంక్రమిక వ్యాధి గతంలో ఒకరి నుంచి మరొకరికి లైంగిక సంపర్కం ద్వారానే వ్యాపించేది. కొత్త వేరియంట్ ఇప్పుడు రోగితో స్పర్శ, దగ్గరగా మాట్లాడడం, రోగి వాడిన దుస్తులు, దుప్పట్లు వాడడం ద్వారా కూడా వ్యాపిస్తున్నట్టు నిపుణుల మాట. మరణాల రేటూ మునుపటి కన్నా పెరిగింది. ఈ ఒక్క ఏడాదే 116కి పైగా దేశాల్లో 15,600కి పైగా కేసులు నమోదయ్యాయి. 500 పైచిలుకు మంది ప్రాణాలు కోల్పోయారు. ఆఫ్రికాలో నిరుటితో పోలిస్తే ఇప్పుడు మరణాలు 160 శాతం పెరిగాయి. ప్రపంచంలో దాదాపు 70 లక్షల మందికి పైగా మరణానికి కారణమైన కోవిడ్ లానే మంకీపాక్స్‌కూ జనం భయపడుతున్నది అందుకే! ఏడాది ట్కక్రితం అత్యవసర పరిస్థితిని ఎత్తివేసినప్పుడే ఎంపాక్స్‌పై దీర్ఘకాలిక నిఘా, నియంత్రణ ప్రణాళికలు అవసరమని డబ్ల్యూహెచ్ఓ తెలిపింది. ఈ వ్యాధి సాంక్రమిక రోగ విజ్ఞానంపై ఇంకా పూర్తిగా అవగాహన లేదంటూ ప్రజారోగ్య నిపుణులు, వైరస్ శాస్త్రవేత్తలు సైతం హెచ్చరించారు. అయినా సరే ఈ రోగాన్ని కనిపెట్టే పరీక్షల్ని మెరుగుపరచడం, టీకాలు - యాంటీ వైరల్ మందులకు సంబంధించి క్లినికల్ పరీక్షలపై దృష్టి పెట్టడం, టీకాల తయారీని విస్తరించడం లాంటి చర్యలేవీ ఆచరణలో పెట్టలేదు. ఈ అంతర్జాతీయ నిర్లక్ష్యమే ఇప్పుడు శాపమైంది. ఇవాళ్టికీ మంకీపాక్స్‌కు టీకాల సరఫరా పరిమితం. నియంత్రణకు కోటి డోసుల అవసరం ఉంటే, 2.1 లక్షల డోసులే తక్షణం అందుబాటులో ఉన్నాయట. డోసులు దానం చేస్తామని యూరోపియన్ యూనియన్, అమెరికాలు వాగ్దానం చేశాయి కానీ, వ్యాక్సిన్‌లపై ఇప్పటికీ కొన్ని అధికాదాయ దేశాల గుత్తాధిపత్యమే సాగుతోంది. అత్యవసరంలో ఉన్న అనేక దేశాలకు అది పెద్ద దెబ్బ. ఆఫ్రికాలో అవసరమున్నా యూరోపియన్ దేశాల్లోనే టీకాలను మోహరించడమే అందుకు ఉదాహరణ. కోవిడ్ కాలంలో లానే ఇప్పుడూ పేదదేశాలకు సాంకేతికత బదలాయింపు జరగట్లేదు. టీకాలకై పెనగులాట తప్పట్లేదు. మహమ్మా రుల కట్టడికి ఒక సమానత్వ ఒప్పందంపై ప్రపంచ దేశాలు విఫలమైతే దెబ్బతినేది ప్రజారోగ్యమే! మన దేశంలోనూ ఈ ఏడాది మంకీపాక్స్ కేసులు బయటపడ్డాయి. ప్రస్తుతం యాక్టివ్ కేసులేవీ లేవనీ, మన దగ్గర ఇది పెద్దయెత్తున రాకపోవచ్చనీ అంచనా. అయినా అప్రమత్తత తప్పదు. కేంద్రం ఇప్పటికే ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిపి, చర్యలు ప్రారంభించింది. రోగ నిర్ధారణ వసతు లతో పాటు, ఆరోగ్య బృందాల్లో అవగాహన పెంచే ప్రయత్నం చేస్తోంది. అక్కడితో ఆగకుండా ప్రజల్లో చైతన్యం కల్పించాలి. రాష్ట్రాలతో అన్ని రకాల కీలక సమాచారాన్ని పంచుకోవాలి. నిజానికి, ఇలాంటి వైరస్‌ల విజృంభణ వేళ వ్యవహరించాల్సిన తీరుపై కోవిడ్ విలువైన పాఠాలే నేర్పింది. ఇన్‌ఫెక్షన్ నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి. అలాగే, కేసుల వివరాలను సమగ్రంగా నమోదు చేయాలి. ప్రాథమిక అంశాలే అనిపించినా, ఇవే అతి ముఖ్యం. కోవిడ్‌లో లాగా కాక ఈసారైనా రోగ నిర్ధారణ కిట్లు, టీకాలు వర్ధమాన దేశాలకు సక్రమంగా చేరితేనే ఉపయోగం. సరిహద్దులు దాటి సులభంగా విస్తరించే ఇలాంటి మాయదారి రోగాలను కట్టడి చేయాలంటే అన్నిచోట్లా సమస్థాయిలో ప్రయత్నాలు జరగడం కీలకం. వ్యాధి సోకిన, సోకే అవకాశం ఉన్న వర్గాలన్నిటికీ టీకాలు అందుబాటులో ఉంచి, సంరక్షణ చేపట్టేలా ఆర్థిక, విధానపరమైన అండదండలు కావాలి. సత్వర, కీలక చర్యలు చేపట్టడమే ముఖ్యమనేది కోవిడ్ నేర్పింది. అందులోనూ ఇలాంటి మాయరోగాలకు ముకుతాడు వేయాలంటే, తొలి 100 రోజుల్లోని ఆచరణే అతి ముఖ్యం. ఎప్పటికప్పుడు స్వరూప స్వభావాల్ని మార్చుకుంటున్న ఎంపాక్స్ ఆఫ్రికా సమస్య, కేసులు బయట పడ్డ కొన్ని దేశాల తలనొప్పి అనుకుంటే పొరపాటు. ఇది ప్రపంచానికే ముప్పు అని ముందు గుర్తించాలి. 'ఇది మరో కరోనా కాదు' అంటూ డబ్ల్యూహెచ్ఓ అంటున్నా, వైరస్ విజృంభణ ధోరణులు భయపెడుతున్నాయి. టీకాలు, చికిత్సలు లేకుండా ఆఫ్రికా దేశాలను వాటి ఖర్మానికి వదిలేయడం దుస్సహం. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలూ సమన్వయంతో కట్టడికి కృషి చేయాలి. అత్యవసర ఆరోగ్య పరిస్థితి అని ప్రకటించడంలోని అసలు ఉద్దేశం అదే! జంతుజాల వైరస్‌లు పదే పదే ఎందుకు తలెత్తుతున్నాయో దృష్టి పెట్టాల్సి ఉంది. విస్మరిస్తే మనకే కష్టం, నష్టం. పారాహుషార్!

# బీసీ యువతరమా, కదలిరమ్ము!




పంచాయతీ నుంచి పార్లమెంటు దాకా బీసీల రిజర్వేషన్ల సాధన, కులగణన కోసం ఉద్యమించే సమయం ఆసన్నమైంది. ఈ చారిత్రక సందర్భంలో బీసీ విద్యార్థి యువత చారిత్రక పాత్రను పోషించే సమయం వచ్చింది. తెలుగు నేల మీద ఎగిసిన ఎన్నెన్నో ఉద్యమాలకు, విప్లవాలకు ప్రాణాలిచ్చి ప్రాణం పోసిన బీసీ యువకుల వారసత్వం చరిత్ర పుటల్లో నిక్షిప్తంగానే ఉంది. మారోజు వీరన్న శంఖం ఊది మొదలుపెట్టిన బీసీ అస్తిత్వ పోరాటాలన్నీ ఇపుడు తిరిగి మొలకెత్తవలసిన సమయం వచ్చింది. రైల్వేస్టేషన్లలో చేతిపనులు చేసి చదువుకుని దేశ రాజకీయ చిత్రపటంలో పాలక రంగంలో రెండవ స్థానానికి ఎదిగిన శివశంకర్ తన ఆత్మకథలో 'అదొక్కటే ముగింపు' అన్న సారాంశాన్ని బీసీ యువతరం తమ మెదళ్ళకెక్కించుకోవాలి. మహాత్మ జ్యోతిబా ఫూలే బహుజనుల కోసం చేసిన పోరాటాలను, తమిళనాడులో రామస్వామి పెరియార్ నేతృత్వంలో కదిలిన ద్రవిడ కజగంల చరిత్రను గుర్తు తెచ్చుకోవాలి. న్యాయ శాఖమంత్రిగా అంబేద్కర్ రాజీనామా చేసి పార్లమెంట్ మెట్ల మీద కండ్ల నీళ్ళు ఎందుకు పెట్టుకున్నాడో ప్రతి బీసీ యువతరం ఊరూరా తిరిగి చాటింపు వేసి చెప్పాలి. రాం మనోహర్ లోహియా, సోషలిస్టు ఉద్యమాల నుంచి యూపీ, బిహార్‌లలో ఏ విధంగా బీసీలు ముఖ్యమంత్రులయ్యారో, విశ్వవిద్యాలయాల ప్రాంగణాల నుంచి పల్లె రచ్చబండల దాకా చర్చల కుంపట్లు రాజేసి చెప్పే బాధ్యతను యువతరం భుజస్కంధాలపై వేసుకోవాలి. మండల్ కమిషన్ పుట్టుకకు జరిగిన ఉద్యమ నేపథ్యాలను, ఆ కమిషన్‌ను అమలు జరపాలని పార్లమెంటు ముందు రెండు వారాలు దీక్ష చేసిన కన్షీరాం, దేశవ్యాప్తంగా ఎగిసిన ఉద్యమాలను, అన్ని పార్టీలలో అగ్రవర్ణ నాయకత్వాలు పన్నిన కుట్ర రాజకీయాలను బీసీ యువతరం విప్పి చెప్పాలి. బీసీ ఉద్యమాలు చేపట్టి తమిళనాడు రాష్ట్రం సాధించుకున్న హక్కుల్ని చాటి చెప్పాలి. తమిళ బీసీ అస్తిత్వ స్ఫూర్తి నేటి ఉద్యమానికి ఎంత అవసరమో బీసీ యువతరమే విశ్లేషించి వాడవాడలా చాటి చెప్పాలి. బీసీ విద్యార్థి యువత తమ చదువులు తాము చదువుకుంటూ, ఉద్యోగాల కోసం పోటీ పరీక్షల్లో పోటీ పడుతూనే, తమ జాతుల కులాల హక్కుల కోసం సమాంతర పోరాటం చేయక తప్పదు. బీసీల హక్కుల సాధన అన్నదాన్ని నిరంతర ఉద్యమంగా ముందుకు తీసుకుపోవాలి. పల్లె నుంచి పట్నం దాకా పట్నాల నుంచి మహానగరాల దాకా ఎక్కడి వాళ్ళు అక్కడనే ఉండి, తమ రోజువారి పనులు కొనసాగిస్తూనే, స్థానిక సంస్థల నుంచి పార్లమెంటు దాకా రిజర్వేషన్ల సాధన, కులగణనపై సమాంతర బీసీ ఉద్యమాన్ని నిర్మించేందుకు యువతరం కీలక భూమికై నిలవాలి. రాజ్యాంగంలోని 16(4), 15(4), 243, 340 ఆర్టికల్స్‌ను క్షుణ్ణంగా అధ్యయం చేసి, వాటిని ప్రతి ఒక్కరికి అర్థమయ్యేలా చెప్పి, రెండు కోట్ల మంది బీసీలను ఒక్కతాటిపైకి తెచ్చే పని చేయాలి. బీసీ యువత విద్యార్థులు నిర్మించబోయే ఉద్యమానికి తెలంగాణ రాష్ట్రంలోని 1 లక్ష మంది బీసీ ఉపాధ్యాయులు, వేలాది మంది బీసీ లెక్చరర్లు, ప్రొఫెసర్లు భావజాల ఆయుధాలను అందిస్తారు. "మేమెంతో మాకంత" అన్న నినాదం సమాజాన్ని ముక్కలు చేసే ఉద్యమం కాదని, అది రాష్ట్రాన్ని దేశాన్ని అభివృద్ధి చేసే ఉద్యమమని వాడవాడలా చాటి చెప్పాలి. పాలించే లక్షణాలు బీసీలకు లేవా? అన్న ప్రశ్న ప్రతి బీసీ ఇంటి గడప దగ్గర లేవాలి. బీసీలకు దక్కాల్సిన అధికారిక వాటాల్ని ఎవరు తన్నుకుపోతున్నారో పూసగుచ్చినట్లు చెప్పాలి. "పంచాయతి నుంచి పార్లమెంటు దాకా బీసీలకు సమవాటాకై పోరు" అన్న ఏకవాక్య నినాద ఉద్యమం ప్రతి బీసీ స్వప్నం కావాలి. సామాజిక న్యాయం కోసం బీసీ యువత గొంతును విప్పి ప్రళయగర్జనలు చేయాలి. బీసీ యువత "మరో బీసీ ప్రపంచం కోసం" నడుంకట్టి ముందుకు సాగాలి. బీసీ ఉద్యమాన్ని సిద్ధాంతీకరించడానికి బీసీ మేధావులు, విద్యావంతులతో లోతుగా అధ్యయనాన్ని చేయించే కార్యక్రమాన్ని చేపట్టాలి. ఉద్యమ భావజాల వ్యాప్తికి బీసీ నవతరం, యువతరం పూనుకోవాలి. పంచాయతీ నుంచి పార్లమెంటుదాకా బీసీల సమవాటా కోసం జరుగుతున్న ఉద్యమానికి బీసీ యువతరం కదిలిరావాలి. మీకోసం... మీ బీసీ ప్రపంచం ఎదురుచూస్తోంది.